నవతెలంగాణ 1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం 14 మే 2023

మిత్రుడి కూతురు ఆపరేషన్ కోసం ఆర్థిక సాయం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో జాలిగామ స్వామి ఆటో డ్రైవర్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అయితే అతని కూతరు ఆనారోగ్యంతో బాధపడుతున్నది. ఈ విషయం తెల్సుకున్న అతని తోటి ఆటో డ్రైవర్ సూరజ్ మిత్రుని కూతురి ఆపరేషన్ కోసం రూ.5000 ఆర్థిక సాయం చేసి ఆదర్శంగా నిలి చాడు. ఆపద కాలంలో ఆదుకోవడమే నిజమైన స్నేహమని.. తనవంతు సాయంగా సాయం చేయడం సంతోషాన్ని ఇచ్చిందని సూరజ్ తెలిపాడు.

ముదిరాజ్‌ల జనాభా తెల్సుకోవడానికి జన గణన



నవతెలంగాణ-జహీరాబాద్

ముదిరాజుల జనాభా ఎంతఉందో తెలుసుకునేందుకే నియోజకవర్గ స్థాయిలో ముదిరాజుల జన గణన లెక్కలను నిర్వహిస్తున్నట్టు సంఘం నాయకులు నారాయణ ముదిరాజ్ అన్నారు. శనివారం జహీరాబాద్ పట్టణంలో జనాభా గణన పుస్తకాలను విడుదల చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ముదిరాజ్‌లు ఆర్థికంగా, రాజకీయంగా, ఉద్యోగరీత్యా రకరకాలుగా అణచివేతకు గురవుతున్నారని.. ఈ నేపథ్యంలో జహీరాబాద్ నియోజకవర్గంలో ముదిరాజ్ జనాభా ఎంత? అందులో ముదిరాజ్ ఓటర్లు ఎంత?వారి విద్య అర్హతలు, కుటుంబ స్థితిగతులు, ఉద్యోగ అవకా శాలు, రాజకీయ కోణం, నిరుద్యోగం, వ్యాపారం,వ్యవసాయ కుటుంబాలు ఇలా పలు అంశాలపై పూర్తి సమాచారం సేకరించడం జరుగుతుందన్నారు. 21వ తేదీన గ్రామ, మండల అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం ఏర్పా టు చేయాలని తీర్మానం చేసినట్టు తెలిపారు. ఈ సమావేశంలో శ్రీశైలం ముదిరాజ్, బరూర్, దత్తాత్రి ముదిరాజ్, విఠల్ ము దిరాజ్, అశోక్ ముదిరాజ్,మహేష్ ముదిరాజ్, రవి ముదిరాజ్, అర్జున్ ముదిరాజ్, శంకర్ ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారంలో అధికారులు విఫలం

నవతెలంగాణ-నర్సాపూర్

కొనుగోలు కేంద్రాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో జిల్లా అధికారులు పూర్తిగా విఫలం చెందారని సీపీఐ(ఎం) మెదక్ జిల్లా కార్యదర్శి ఎ.మల్లేశం అనారు. శనివారం నర్సాపూర్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా 436 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వడ్లు కొనడానికి మాత్రం కేవలం 33 రైస్ మిల్లులకు పర్మిషన్ లు ఇవ్వడం సరైంది కాదన్నారు. వెంటనే అధికారులు స్పందించి వడ్లు కొనుగోలు చేసేందుకు ఎక్కువ శాతం రైస్ మిల్లులకు అనుమతులు ఇచ్చి రైతులకు ఇబ్బందులు కలవకుండా ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ననాఇబ్బందులకు గురవుతున్నారని.. లారీలను సక్రమంగా పంపాలని కోరారు. అనేక కేంద్రాల వద్ద టపర్లు లేవని వెంటనే టాపర్లను అందించాలని అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నర్సమ్మ , నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి నాగరాజు , నాయకులు కాళిదాసు, సురేష్, రాములు, పెంటయ్య పాల్గొన్నారు.



బీజేపీ కుట్రలను ప్రజలు తిప్పికొట్టారు

నవతెలంగాణ-అమీన్‌పూర్

కర్నాటక ఎన్నికల్లో బీజేపీ కుట్రలను ప్రజలు తిప్పికొట్టి.. కాంగ్రెస్ పార్టీకి పట్టం గట్టారని టీపీసీసీ ఉపాధ్యక్షులు, మెదక్ పార్లమెంటు ఇంచార్జి గాలి అనిల్ కుమార్ అన్నారు. నియోజకవర్గంలోని అయన కార్యాలయం ఎదురుగా టపాసులు కాల్చి, స్వీట్స్ తినిపించుకుంటూ సంబురాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలో కులాల మతాల పేరుతో విభజించి పాలించాలని చూస్తున్న బిజెపి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయన్నారు. ఇందుకు కర్ణాటక ఎన్నిక ఫలితాలే నిదర్శనమన్నారు. సామాన్యులు మోయలేని విధంగా నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటుతున్న వేళ సరైన సమయంలో బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పిన కర్ణాటక ప్రజలు బుద్ధి చెప్పారాన్నారు. రాహుల్ గాంధీ చేపట్టినట్టి భారత్ జోడో యాత్ర ద్వారా దేశం లో కులాలకు మతాలకు భిన్నంగా అన్ని కులాలవారితో మమేకమై ప్రేమానురాగాలను పంచుతూ వెళ్లారనా న్నరు. తెలంగాణలోను స్పష్టమైన మెజారిటీతో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మవీన్‌గౌడ్, రామచంద్రపురం మాజీ వైస్ ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, మైనార్టీ సంగారెడ్డి చైర్మన్ హబీబ్ జానీ, బాబు గౌడ్, తూర్పు శ్రీను, అరుణ్ గౌడ్, పీటర్, ఆవేజ్ ఖాన్, అజారుద్దీన్, పఠాన్ చెర్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహేష్, మీరాజ్ ఖాన్, జవీద్, ఖదీర్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మద్యం వరదా..

- బెల్టు షాపుల్లో భారీగా అమ్మకాలు
- పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-మునిపల్లి

గ్రామాల్లోని కిరాణా దుకాణాలు మరో వైన్స్‌గా మారి.. మద్యం వరదా పారిస్తున్నాయి. రాత్రి, పగలు తేడా లేకుండా మద్యం విక్ర యాలు జోరుగా సాగుతున్నాయి. దీంతో గ్రామీణ యువత మద్యానికి అలువాటు పడి పెడదారి పడుతున్నారని పలువురు వాపోతున్నారు. గ్రామంలోనే మందు దొరుకుతుం డడంతో చాలామంది కూలీ డబ్బులు మొత్తం బెల్ట్ షాపుల్లో పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి.. గ్రామాలో బెల్ట్ షాపులు నడపకుండా చూడాలని కోరుతున్నారు.

మండలంలోని 32 గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నడిపిస్తున్నారు. 24 గంటలూ మందు దొరుకుతుండడంతో.. చాలామంది మద్యానికి అలవాటై జీవితాన్ని నాశనం చేసుకుం టున్నారు. యువకులు కూడా నిత్యం మద్యాన్ని సేవిస్తూ.. అప్పుల పాలవుతున్నారు. కుటుంబాన్ని రోడ్డుకు ఈడిస్తున్నారు. మద్యానికి బానిసై కొందరు ప్రాణాలు సైతం తీసుకుంటుంన్నారు. దీంతో వారి కుటుంబం, చిన్న పిల్లల భవిష్యత్తు అంధకారంగా మారుతు న్నదన్నారు. ఇంత జరుగుతున్నా ఎక్సైజ్ అధికారులు మామూళ్లు తీసుకుంటూ.. చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారని పెద్దఎత్తున విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా స్పందించి.. గ్రామాల్లో బెల్ట్ షాపులు నడపకుండా చూడాలని కోరుతున్నారు.




కేంద్రం నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి

నవతెలంగాణ-జహీరాబాద్

కేంద్ర ప్రభుత్వ 13, 14 ఫైనాన్స్‌కు సంబంధించిన నిధులతోనే రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నదని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నౌబాద్ జగన్నాథ్ అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో నాయకులు రామ్ చందర్ దామోదర్, జనార్ధన్ రెడ్డి, సుదీర్ బండారిలతో కలసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. నిరుద్యోగ మార్చ్ నిర్వహిస్తే.. దానిపై జిల్లాలోని దళిత శాసనసభ్యులు క్రాంతి కిరణ్, మాణిక్యరావు మాట్లాడడం హేయమైన చర్య అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు కేంద్ర ప్రభుత్వం ఎన్ని నిధులు కేటాయించిందో దానిపై తాము చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి మోసం చేసిన బీఆర్ఎస్ నాయకులు.. తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలో అనేక పరిశ్రమలు ఉన్నాయని.. స్థానికులకు ఒక్కరికైనా ఆ పరిశ్రమల్లో మాణిక్‌రావు ఉద్యోగం పెట్టించారా అని ప్రశ్నించారు. బలహీనత కారణంగానే నిమ్జ్ పనులు ముందుకు సాగడం లేదని ఆరోపించారు. సింగూరు జలాలు జహీరాబాద్‌కు ఎప్పుడు వస్తాయని ప్రశ్నించారు. జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికలు స్థానిక ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగానే జరగడంలేదని ఇది వారి అసమర్థల పాలనకు నిదర్శనయన్నారు. ఈ సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ జనార్ధన్ రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ నాయకులు అశోక్ బెల్కేరి, సోమ అనిల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు..

సంగారెడ్డి.. నెం.1గా నిలవాలి

వచ్చే యేడు పదో తరగతి ఫలితాల్లో..



- వరుసగా రెండోసారి 3వ స్థానంలో నిలవడం సంతోషం
- విద్యార్థులకు, జిల్లా కలెక్టర్ , విద్యా శాఖ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, ఉపాధ్యాయులకు తల్లితండ్రులకు అభినందనలు
- చీఫ్ మినిస్టర్స్ కప్ క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించుకుందాం
- ధాన్యం కొనుగోళ్ళు వేగవంతం చేయాలి
- మంత్రి తన్నీరు హరీశ్‌రావు

నవతెలంగాణ-మెదక్‌ప్రాంతీయప్రతినిధి

గత సంవత్సరం, ఈ సంవత్సరం స్ఫూర్తితో వచ్చే సంవత్సరం పది ఫలితాల్లో రాష్ట్రంలోనే సంగారెడ్డి జిల్లా అగ్రస్థానంలో నిలవాలని రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు ఆకాంక్షించారు. పదో తరగతి ఫలితాలు, చీఫ్ మినిస్టర్స్ కప్‌క్రీడా పోటీల నిర్వహణ, ధాన్యం కొనుగోళ్ల పురోగతిపై జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులతో మంత్రి శనివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సంవత్సరం పదో తరగతి రిజల్ట్స్‌లో 147 ప్రభుత్వ పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించగా, రెండు మండలాలు వంద శాతం ఉత్తీర్ణత సాధించాయన్నారు. ప్రభుత్వ పాఠశాలో చదివిన 110 మంది విద్యార్థులకు 10/10 జీపీఏ వచ్చిందని, ఇదే స్ఫూర్తి నిరంతరం కొనసాగలన్నారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు, స్నాక్స్‌తో ఎంతో ప్రయోజనం చేకూరిందన్నారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులందరికీ మంత్రి అభి నందనలు తెలిపారు. విద్యార్థులు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, తల్లి తండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. జిల్లా మూడో స్థానంలో నిలపడంలో ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజా ప్రతినిధుల కృషి ఎంతో ఉందని, ఇదే స్ఫూర్తి కొనసాగాలని మంత్రి కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో రెసిడెన్షియల్ స్కూళ్లలో ఫలితాలు మెరుగైయ్యాయని, ఇది ప్రభుత్వం అందిస్తున్న కార్పోరేట్ విద్యకు నిదర్శనమన్నారు. త్వరలో 10 తర గతిలో 10/10జీపీఏ సాధించినవిద్యార్థులకు, వంద శాతం ఫలితాలు సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయ లకు అభినందన సభ ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు సూచించారు.

చీఫ్ మినిస్టర్స్ కప్ క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించుకుందామని మంత్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీఠ వేస్తున్నదని,యువతకు చదువు తో పాటు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని మంత్రి వెల్లడించారు. ఈ నెల 15 నుంచి 17 వరకు మండల స్థాయిలో, 22 నుంచి 24 వరకు జిల్లా స్థాయిలో నిర్వహించు సీఎం కప్ క్రీడా పోటీలకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. నేను కూడా జిల్లా స్థాయి టోర్నీ పాల్గొంటానని మంత్రి చెప్పారు. ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు యువత ను భాగస్వామ్యం చేయడం లో చొరవ చూపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం కప్-2023 క్రీడా పోటీలకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. మూడు రోజుల పాటు వివిధ క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించస్తుండగా వాటిని విజయవంతం చేసేందుకు అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలన్నారు. మండల స్థాయిలో రాణించిన వారిని జిల్లా, రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసే అవకాశం ఉండడంతో తమ ప్రతిభను చాటేందుకు యువతకు మంచి అవకాశమన్నారు. ఈనెల 15,16,17 తేదీల్లో సీఎం కప్ టోర్నీలు మండల స్థాయిలో జరుగను న్నాయని, ఇందులో భాగంగా అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ అంశాల్లో పోటీలు నిర్వహిస్తారని, మండల స్థాయిలో గెలుపొందిన జట్లను జిల్లా పోటీలకు ఎంపిక చేస్తారన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చూపితే రాష్ట్ర స్థాయిల్లో అవకాశం కల్పిస్తారన్నారు. మండల స్థాయిలో పోటీల నిర్వహణకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని, ఎంపీపీ చైర్మన్‌గా, ఎంపీడీఓ కన్వీనర్‌గా, జడ్పీటీసీ, తహసీల్దార్, ఎంఈఓ లేదా గెజిటెడ్ హెచ్‌ఎం, ఎస్ఐ, పీఈటీలు సభ్యులుగా కమిటీ చేయాలని, యూత్‌ను కూడా ఈ కమిటీలో వేసుకోవాలన్నారు. గ్రామీణ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు సీఎం కప్ టోర్నమెంట్ ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. ఇందులో రాణించే క్రీడాకారులకు మంచి అవకాశాలు లభిస్తాయని, మండలంలోని క్రీడాకా రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించి సత్తా చాటాలని మంత్రి పిలుపు నిచ్చారు. అట్టహాసంగా సీఎం కప్ ను నిర్వహించాలని, బ్యానర్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. సీఎం క్రీడా పోటీల గురించి ప్రచారం బాగా చేయాలని, యువతను భాగస్వామ్యం చేస్తూ ప్రారంభం కు ముందు ర్యాలీలు నిర్వహించాలని మంత్రి సూచించారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి..

జిల్లాలో ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలని మంత్రి సంబంధిత అధికారులకు ఆదేశించారు. ధాన్యం తడవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అన్ని కొనుగోలు కేంద్రాలలో తగినన్ని టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఏ రోజు కారోజు రైస్ మిల్లులకు తరలించాలన్నారు. రైతులకు సకాలంలో ధాన్యం డబ్బు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్లు, ప్యాక్, ఏఎంసి చైర్మన్లు, సంబంధిత అధికారులందరూ యాక్టివ్ గా ఉండి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ త్వరితగతిన జరిగేలా పర్యవేక్షించాలని సూచించారు. ఇష్టం వచ్చినట్టుగా తరుగు తీయకుండా చూడాలన్నారు. జొన్నలు ,మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, ఎంపీలు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, డీసీఎంఎస్, డిసిసిబి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లు, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, డి ఈ ఓ, జడ్పీహెచ్‌ఎంలు, ప్రిన్సిపాల్స్, ఎంఈఓ లు, ఆర్ సి ఓ లు, కేజీబీవీ, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్స్, ధాన్యం కొనుగోలు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, ప్యాక్స్, ఏఎంసి చైర్మన్లు, వ్యవసాయ శాఖ అధికారులు, పౌరసరఫరాల శాఖల అధికారులు,సిబ్బంది, డిటిసిఎస్, సీసీలు, డిపిఎంలు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు, రైస్ మిల్లర్లు, ఎమ్మెస్‌ఓలు, ఆర్డీవోలు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



వీఓఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- ప్రభుత్వ మెడలు వంచి హక్కులు సాధించుకోవాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

నవతెలంగాణ-జోగిపేట

ఐకేపీ వీఓఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని.. వారిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. శనివారం 27వ రోజు సందర్భంగా జోగిపేటలో ఐకేపీ వీవోఏల సమ్మె శిబిరాన్ని సందర్శించి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ.. ఐకెపి వీవోఏలు సమస్యల పరిష్కారం కోసం నిరవధికంగా సమ్మె చేస్తున్నా.. రాష్ట్ర ప్రభుత్వం స్పందించడంలేదని విమర్శించారు. వారికి కనీసవేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామ సంఘం గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతినెలా వీఓఏల వ్యక్తి ఖాతాల్లో వేతనాలు వేయాలని కోరారు. ఎస్‌హెచ్‌జీ, వీపీ లైవ్ మీటింగ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వీఓఏలకు సీసీలుగా ప్రమోషన్లు కల్పించాలనీ, రూ.10 లక్షల ఆరోగ్య సాధారణ బీమా సౌకర్యాలను కల్పించాలని కోరారు. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు సంఘటితంగా పోరాడాలని పోరాటానికి సీపీఐ(ఎం) ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.సాయిలు, డివిజన్ కార్యదర్శి డి.విద్యాసాగర్, వీఓఏల అధ్యక్షులు మల్లయ్య కార్యదర్శి ఆంజనేయులు కోశాధికారి విజయ వీఓఏలు లక్ష్మణ్ అబ్దుల్ ఫహీం, లాయకలి, బాలయ్య, స్వప్న సునీత కవిత లక్ష్మి సువర్ణ అనిత రేణుక, బి అశోక్, ఎండి అఫ్సర్, వీరమని, ఎం.అశోక్, చంద్రిక, అర్షియ, భాగయ్య తదితరులు పాల్గొన్నారు.

బైక్, టాటాఏస్ ఢీకొని ఇద్దరు యువకుల దుర్మరణం

నవతెలంగాణ-జోగిపేట



నాగరాజు (ఫైల్) రాములు (ఫైల్)

అతివేగంగా, అజాగ్రత్తతో వచ్చిన ఓ టాటా ఏస్ వాహనం బైక్‌ను ఢీకొట్టడంతో.. ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన అందోలు మండలం బ్రహ్మణపల్లి చౌరస్తా వద్ద శనివారం మధ్యాహ్నం చోటు జరిగింది. జోగిపేట ఎస్సై సామ్యా నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. అందోల్ గ్రామానికి చెందిన గాండ్ల రాములు (29), డాకూర్ గ్రామానికి చెందిన చింతకి నాగరాజు (24)లు బైకుపై తాలెల్మ లోని ఓ ఫంక్షన్‌కు వెళ్లి, జోగిపేట వైపు వస్తున్నారు. ఈ క్రమంలో ఎదురుగా వస్తున్న టాటాఏస్ వాహనం వేగంగా వచ్చి వారి బైక్‌ను ఢీకొట్టగా అక్కడి కక్కడే మృతి చెందారు. పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి మృతదేహాలను జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం పంపిం చారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

చేసిన కట్టానికి పైసలివ్వలేదని 30 కి.మీ కాలినడక

- కార్మికశాఖ అధికారికి ఫిర్యాదు చేయడానికి చేర్యాల నుంచి సిద్దిపేటకు నడచి వచ్చిన ఇటుక బట్టీ కూలీలు



నవతెలంగాణ-చేర్యాల

'రాష్ట్రం కాని రాష్ట్రం నుంచి వచ్చారు. రెక్కలు ముక్కలు చేసుకుని కష్టం చేశారు. పని పూర్తైనా యజమాని దబ్బులు ఇవ్వలేదు. డబ్బుల కోసం అడిగితే.. మీకు ఇచ్చేది లేదంటూ వారిపైనే దుర్భాషలాడాడు. చేతిలో చిల్లీ గవ్వ లేదు. కార్మిక శాఖ అధికారికి ఫిర్యాదు చేయాలంటే 30 కిలోమీటర్లు నడ వాలి. ఏం చేయాలో తెలియక ముల్లె మూట సర్దుకుని.. కుటుంబంతో కలిసి కాలినడకన లేబర్ ఆఫీస్‌కు బయల్దేం ారు. మండుటెండలో పొట్టచేత పట్టుకుని నడుస్తున్న వారి ధీన స్థితి అందరినీ కలిచి వేసింది.' ఈ ఘటన చేర్యాల పట్టణంలో శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..

ఆంధ్ర ప్రాంతానికి చెందిన రామకృష్ణ చాలాకాలం క్రితం పట్టణంలో స్థిర పడి పట్టణ శివారు తూర్పు గుంటూరు పల్లి సమీపంలో ఇటుక బట్టి నిర్వహిస్తున్నాడు. ఆరు నెలల క్రితం చత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి చెందిన 40 కుటుంబాల కార్మికులను పనుల కోసం ఇక్కడికి తీసుకువచ్చాడు. బట్టీ పనులు పూర్తి కావడంతో కూలి డబ్బులు ఇవ్వాలని రామకృష్ణను ఆ కూలీలు అడిగారు. దీంతో డబ్బులు ఇచ్చేది లేదని దుర్భాషలాడుతూ చేయి కూడా చేసుకున్నాడని కూలీలు ఆరోపిస్తున్నారు. జరిగిన అన్యాయాన్ని కార్మిక శాఖ అధికారికి ఫిర్యాదు చేయాలని నిర్ణయించుకొని కుటుంబ సభ్యలతో ముల్లె, మూట సర్దుకొని ఎండను లెక్క చేయకుండా మండుటెండలో కాలినడకన సిద్దిపేటకు బయలుదేరినట్టు తెలిపారు. అయితే దారి పొడవునా ఎవరు అడిగినా ఇటుక బట్టి నిర్వాహకుడు తమకు అన్యాయం చేశాడని లేబర్ అధికారికి ఫిర్యాదు చేయడానికి వెళుతున్నామని తెలుపుకుంటు ముందుకు సాగారు. ఈ దృశ్యాన్ని చూసిన ప్రతీ ఒక్కరూ లాక్ డౌన్ పరిస్థితి గుర్తుకు తెచ్చుకున్నారు.

ఘోర రోడ్డు ప్రమాదం

- ఇద్దరు మృతి, ఐదుగురు పరిస్థితి విషమం
- కాలు కోల్పోయిన వధువు
- రిసెప్షన్ ఫంక్షన్‌కు వెళ్లి వస్తు ప్రమాదం





నవతెలంగాణ-పటాన్‌చెరు

వరుడి ఇంటికి విందుకు వెళ్లి డీసీఎం వ్యానులో తిరిగి వస్తున్న పెళ్లి బృందం.. సంగారెడ్డి జిల్లా రుద్రారం గ్రామ సమీపంలో ప్యాలస్ హోటల్ వద్ద శుక్రవారం అర్ధరాత్రి ఒంటిగంట ప్రాంతంలో ఘోర రోడ్డు ప్రమాదానికి గురైంది. పటాన్‌చెరు సీఐ వేణుగోపాల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. చిట్కుల్ గ్రామానికి చెందిన సంగన్నగారి అమృత, రామచంద్రయ్య దంపతుల కుమార్తె నాగరాణికి రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిన్న మంగళారం గ్రామానికి చెందిన భూషణ్‌కు ఈనెల 11న ఇస్నాపూర్ బాలాజీ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా వివాహం జరిగింది. 12వ తేదీన వరుడి ఇంటికి విందుకు హాజరైన వధువు బంధువులు డీసీఎం వ్యాన్‌లో తిరిగి వస్తుండగా ఈ ప్రమాదానికి గురయ్యారు. ప్రమాద సమయంలో డీసీఎంలో దాదాపు 45 మంది ఉన్నట్టు సమాచారం. ఈ ఘోర ప్రమాదంలో చిట్కుల్ గ్రామానికి చెందిన సంఘనగారి కిష్టమ్మ (65), సోనాపురం గ్రామానికి చెందిన ఏర్పుల రాములమ్మ (54) అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడ్డ వధూవరులు గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వధువు నాగరాణికి ఒక కాలు తొలగించిన వైద్యులు.. మరో కాలు కూడా తొలగించాల్సిన అవసరం ఉందని చెప్పినట్టు సమా చారం. మదీనాగూడ అర్చన ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న సంగన్నగారి రాములు, బుచ్చయ్య, బీరంగూడ పనేసియాలో చికిత్స పొందుతున్న అంతమ్మ, దుర్గయ్యల పరిస్థితి విషమంగా ఉంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ మరో 20 మంది వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతుండగా పదిమంది స్వల్ప గాయాలతో ఇంటికి చేరుకున్నారు. డ్రైవర్ రాజేందర్ కు ఎటువంటి గాయాలు కాలేదు. ప్రస్తుతం అతను పోలీసుల అదుపులో ఉన్నట్టు సమాచారం. కాగా విషయం తెలుసుకున్న చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ అన్ని ఆసుపత్రు లకు వెళ్ళి క్షతగాత్రులకు ఆయా ఆసుపత్రుల్లో ఆర్థిక సహాయం అందించి మెరుగైన చికిత్స అందేలా ఏర్పాట్లు చేశారు.

డ్రైవర్ మద్యం సేవించి వాహనం నడపడం వల్లే ఇంతటి ఘోర ప్రమాదం చోటుచేసుకున్నట్టు సమాచారం. ఈ మేరకు మృతదేహాలను పంచనామా నిమిత్తం పటా న్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతురాలు కిష్టమ్మ కుటుం బాన్ని పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చా రు. జరిగిన ప్రమాదం పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మాజీ జెడ్పిటిసి, ఓబీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడీల శ్రీకాంత్ గౌడ్ క్షతగాత్రులను పరామర్శించారు.



గౌరవెల్లి ప్రాజెక్టుపై సవతి తల్లి ప్రేమ

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

సిద్ధిపేట జిల్లాలోని మల్లన్న సాగర్, రంగనాయక సాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టులు మూడేండ్ల వ్యవధిలో పూర్తికాగా.. గౌరెల్లి ప్రాజెక్టు పనులు మాత్రం నత్తనడకగా సాగుతున్నాయని, గౌరవెల్లి ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం సవితి తల్లి ప్రేమ చూపిస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ విమర్శించారు. శనివారం హుస్నాబాద్ లోని అనభేరి సింగిరెడ్డి అమరుల భవన్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు హుస్నాబాద్ ప్రాంతం చైతన్యవంతమైన ప్రాంతం కాబట్టి 8సార్లు సిపిఐ ఎమ్మెల్యేను గెలిపించుకున్నారన్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన వారు కేవలం కమ్యూనిస్టులేనని ఈమధ్య కాలంలో పుట్టుకొ చ్చిన బూర్జువా పార్టీలు హుస్నాబాద్ అభివృద్ధిని చేయడంలో విఫలమవుతున్నారని విమర్శించారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఈ నెల15న హుస్నాబాద్ చేపట్టే భారీ బహిరంగ సభకు నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొయ్యడ సృజన్ కుమార్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయం ప్రతిపక్షాలకు చెంపపెట్టు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పూర్తి మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయం ప్రతిపక్షాలకు చెంపపెట్టులాంటిదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్‌రెడ్డి అన్నారు. అత్యధిక స్థానాల్లో విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనం తరం ఆయన మాట్లాడుతూ.. భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మక భారత్ జోడో యాత్ర ఫలితమే ఈ కర్ణాట క విజయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడ్డ కన్నడ ప్రజానీకానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో రేయింబవళ్లు కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు అభిన ందనలు తెలిపారు. ఇలాగే రాబోయే ఎన్నికలలో సమిష్టి కృషి తో పనిచేస్తామని, ప్రజలు అటు కేంద్రంలో బీజేపీ పాలన ఇటు రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనతో విసిగిపోయారని తెలంగాణ తల్లి సోనియమ్మ రాజ్యం తెచ్చి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. 2024లో రాహు ల్ గాంధీ ప్రధానమంత్రి పీఠాన్ని అలంకరిస్తారని, కాంగ్రెస్ పార్టీ ఎదురులేని శక్తిగా అవతరిస్తుందని వ్యాఖ్యానించారు.

పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

- రౌండ్ టేబుల్ సమావేశంలో కార్మిక సంఘాల డిమాండ్







నవతెలంగాణ-సంగారెడ్డి

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సంగారెడ్డిలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు, హెచ్‌ఎంఎస్ రాష్ట్ర నాయకులు ఈశ్వర్ ప్రసాద్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ప్రసాద్, ఐఎన్‌టియుసి జిల్లా నాయకులు రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ జూనియర్ కార్యదర్శులు తమ న్యాయమైన డిమాండ్ కోసం గత 14 రోజుల నుంచి సమ్మె చేస్తుంటే.. పరిష్కరించాల్సిన ప్రభుత్వం, ఉద్యోగాల నుంచి తొలగిస్తామని బెదిరించడం సరికాదన్నారు. బెదిరింపులకు కార్మికులు ఉద్యోగులు భయపడరని వారి పోరాటానికి కార్మిక సంఘాల మద్దతు ఉంటుందన్నారు. మూడేండ్ల తర్వాత రెగ్యులరైజ్ చేస్తామని చెప్పి.. నాలుగేండ్లు దాటినా రెగ్యులర్ చేయకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో వారు సమ్మెకు వెళ్లారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి.. వారిని వెంటనే రెగ్యులర్ చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వ బెదిరింపులకు భయపడకుండా సమస్య పరిష్కారం అయ్యే వరకు ఐక్యంగా ఉద్యమించాలని, వారి పోరాటానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. అనంతరం సమ్మెటెంట్ వద్దకు వెళ్లి మద్దతు తెలుపుతామని అన్నారు.

జోగిపేట : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. సాయిలు అన్నారు.జోగిపేటలో నిర్వహించిన సీఐటీయూ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు గ్రామాలను అభివృద్ధి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వంకు అనేక అవార్డ్ లు తెచ్చరన్నారు. గ్రామాలలో డంప్ యార్డ్, హరితహారం, వైకుంఠధామం, ఉపాధి హామీ పథకం అమలు, కరోనా కష్టకాల ంలో గ్రామానికి వస్తే అనేక రకాలు పనిచేశారన్నారు. నాలుగేండ్లు గడుస్తున్నా.. రెగ్యులర్ చేయకపోవడంతో వారు సమ్మెకు దిగారన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి వారిని రెగ్యులర్ చేయాలన్నారు. సమస్య పరిష్కా రం అయ్యే వరకు పోరాడాలని.. వారికి తమ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డి.విద్యాసాగర్, నాయకులు యశోద, షేకమ్మ, రాములు, కృష్ణ, మల్లయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.





ఘనంగా తుమ్మల దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-అమీన్‌పూర్



అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డి వివాహ వార్షికోత్సవం సందర్భంగా.. ఆయన నివాసంలో ముఖ్య నాయకులు, వివిధ కాలనీల వాసులు, టిపిఆర్ అభిమా నులు సునీత పాండురంగారెడ్డి దంపతులతో కేక్ కట్ చేయించి వారికి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తుమ్మల మాట్లాడుతూ.. తమ వార్షికోత్సవ సందర్భంగా ఆశీస్సులు అందించిన ప్రతీ ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మున్సిపల్ చైర్మెన్ తుమ్మల దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా బిఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్య క్షులు పెద్దింటి దీపక్ రెడ్డి, జయసూర్య, సాయి, అఖిల్, అనిల్, హర్ష సుశాంత్, రాజు ఆధ్వర్యంలో వారికి ప్రత్యేక జ్ఞాపకం బహుకరించారు.

బీజేపీకి పతనం ఆరంభం..

అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



నవతెలంగాణ-జోగిపేట

దేశంలో బీజేపీ పతనం ప్రారంభమైందని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. బీజేపీ పతనానికి కర్ణాటకలో ప్రజలు ఓడించడమే నిదర్శనమన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బీజేపీ కేంద్రంలో పాలన చేయడం లేదన్నారు. వివక్షత విద్వేషాలను పెంచి పోషిస్తుందన్నారు. కర్ణాటకలో ఫలితాలను చూసి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇక్కడ అలాంటి ఫలితాలు వస్తాయన్న వారి ఆశలు భ్రమలు అన్నారు. తెలంగాణ పథకాలను కర్ణాటకలో కాంగ్రెస్ కాపీ కొట్టిందన్నారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోని బీఆర్ఎస్ పార్టీ పైన ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారన్నారు.

గీతంలో కేఎస్పీపీ పట్టభద్రుల దినోత్సవం

ముఖ్య అతిథిగా హాజరుకానున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

నవతెలంగాణ-పటాన్‌చెరు

కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కేఎస్పీపీ) తొలి పట్టభద్రుల దినోత్సవాన్ని నేడు(ఆదివారం) గీతం హైదరాబాద్ ప్రాంగణంలోని శివాజీ ఆడిటోరియంలో మధ్యాహ్నం 3.00 గంటలకు నిర్వహించనున్నారు. దీనికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు హాజరు కానున్నారు. పబ్లిక్ పాలసీ స్నాతకోత్తర (పీజీ) డిగ్రీని పూర్తిచేసిన దాదాపు 43 మంది విద్యార్థులకు ఈ సందర్భంగా పట్టాలను ప్రదానం చేయనున్నారు. గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్, కులపతి వీరేందర్ సింగ్ చౌహాన్, ఉపకులపతి దయానంద సిద్ధవట్టం, కేఎస్పీపీ డీన్ సయ్యద్ అక్బరుద్దీన్, గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు పాల్గొననున్నారు.



పేద కుటుంబాలకు ఎమ్మెల్యే సాయం

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని మూడు పేద కుటుంబాలకు పటాన్చెరు నియోజకవర్గ శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు. ఖాజిపల్లి గ్రామానికి చెందిన జాజుల బాల్‌రాజ్ కూతురి వివాహానికి రూ.15,000, ఎర్రోల సుజాత కుటుంబానికి రూ.5,000, అలాగే ఇటీవల మరణిం చిన సహదేవ కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సాయం అందజేయించారు. ఈ సహాయాన్ని సదరు కుటుంబాలకు ఖాజిపల్లి బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు శనివారం అందజేశారు



ప్రభుత్వం స్పందించే వరకు పోరాటం..

నవతెలంగాణ-ఝరాసంగం

ప్రభుత్వం స్పందించే వరకు సమ్మె ఆపేదే లేదని మండల వివోఏలు పేర్కొన్నారు. శనివారం నాటికి వీవోఏల నిరవధిక సమ్మె 27వ రోజుకు చేరుకుంది. ప్రధానంగా తమను సేర్ప్ ఉద్యోగ గుర్తించి కనీస వేతనం 26 వేలు తగ్గకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా కనీస బీమా సాధరణ బీమా కల్పన, వివో ఎలా ఆన్లైన్ మీటింగ్ రద్దు చేయాలన్నారు. అంతేకాకుండా వివోఏలకు ప్రసూతి సెలవులు కల్పించాలని కోరారు, అర్హులైన వారికి సిసిలుగా ప్రమోషన్లు కల్పించాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. కార్యక్రమంలో మండల విఓఎలు పాల్గొన్నారు.



ఆడపడుచు పెండ్లికి పుస్తెమెట్టెలు అందజేత

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని నల్తూర్ గ్రామపంచాయతీ మధిర గ్రామమైన కొర్ల కుంటకు చెందిన గంగనోల్ల లింగయ్య కూతురు వివాహానికి శనివారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ పుస్తెమెట్టలు సాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో నీలం మధు ముదిరాజ్ యువసేన ప్రతినిధులు పాల్గొన్నారు.



మండల పరిధిలోని అండూర్ గ్రామానికి చెందిన కుమ్మరి ప్రమీల కూతురు వివాహానికి బీఆర్ఎస్ రాష్ట్ర నేత నీలం మధు ముదిరాజ్ పుస్తెమెట్టలు సాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో అండూర్ నీలం మధు ముదిరాజ్ యువసేన ప్రతినిధి బృందం పాల్గొన్నారు.



ఛలో హైదరాబాద్ విజయవంతం చేయండి

నవతెలంగాణ-న్యాల్‌కల్

జూన్ 4న హైదరాబాద్‌లోని నాపంల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించ తలపెట్టిన ఛలో హైదరాబాద్ మహర్యాలీకి లింగాయత్ సమాజ్ వారందరూ పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పలువురు పిలుపునిచ్చారు. మండలంలోని రేజింతల్, హద్నూర్, మిర్జాపూర్ (బి) గ్రామాల్లో జూన్ 4వ తేదీన మహా ర్యాలీ విజయవంతం కోసం లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో గోడపత్రికతో ప్రచారం ముమ్మరం చేశారు. కరపత్రాల ప్రచారంలో లింగాయత్ సమాజ్ పెద్దలు బసవరాజ్ పాటిల్, సంగప్ప, అరుణ్ కుమార్, సంగమేశ్, రిపోర్టర్ సిద్ధు, సోమశేఖర్, మానిక్, తదితరులు ఉన్నారు.

వైయస్ఆర్టీపీలో చేరికలు..



నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని కొల్కూర్ గ్రామానికి చెందిన పలువురు వైయస్ఆర్ తెలంగాణ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ లక్ష్మారెడ్డి సాయినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ టీపీలో చేరారు. పార్టీ అధ్యక్షురాలు షర్మిల.. నిరుద్యోగుల కోసం, ప్రజాసమస్యల పట్ల చేస్తున్న పోరాటానికి తోడుగా నడవాలనే ఉద్దేశంతో పార్టీలో చేరామన్నారు.

దేశంలో మార్పు తథ్యం..

- మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ
- కర్నాటకలో పార్టీ విజయం పట్ల.. ఘనంగా సంబురాలు



జోగిపేట



మునిపల్లి

నవతెలంగాణ-జోగిపేట

దేశంలో రానున్న రోజుల్లో మార్పు తథ్యమని మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహ అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడం పట్ల శనివారం జోగిపేటలో బాణాసంచాలు కాల్చి స్వీట్లు తినిపించుకున్నారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ప్రజలే న్యాయ నిర్ణేతలని, మార్పురావాలని అనుకుంటే ప్రధాని, సీఎంలనైనా ఓడిస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలపై ఉన్న నమ్మకంతో చరితాత్మక విజయ మందించారన్నారు. అబద్దాలు, మోసాలు దేశాన్ని అభద్రతకు గురిచేస్తాయన్నారు. దేశ సమగ్రత, ఐక్యత, సామాజిక రాజకీయ అర్థిక అసమానతలు పోవాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యవున్నారు. ఈ ఫలితాలతో దేశంలో సమూలంగా మార్పులు వస్తాయన్నారు. 60 ఏండ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నేరవేర్చింది కాంగ్రెస్ పార్టీయేనని గుర్తుచేశారు. 2014-2018లలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఇతరత్రా కారణాలతో కాంగ్రెస్ పార్టీ ఓడినా, ప్రజల్లో మాత్రం పార్టీపై నమ్మకం, విశ్వాసం అలాగే ఉందన్నారు. అందర్ని కలుపుకుని పోయె పార్టీ కాంగ్రెస్ పార్టీయేనన్నారు. రానున్న ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కూడా ఖచ్చితమైన మార్పు రావాలని ప్రజల్లో ఉందని, ఆదిశగా ప్రజలు చైతన్యం కావాలన్నారు. ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు త్రిష దామోదర్, మండల పార్టీ అధ్యక్షుడు శివరాజ్, మున్సిపల్ కౌన్సిలర్లు ఎస్.సురేందర్‌గౌడ్, రంగ సురేష్, ఎ.చిట్టిబాబు, హరికృష్ణాగౌడ్, డి.శంకర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు, మాజీ ఎంపీటీసీలు డీజీ.వెంకటేశం, రాజీరెడ్డి, మాజీ కౌన్సిలర్లు ప్రదీప్‌గౌడ్, శరత్‌బాబు, సీడీసీ మాజీ డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మునిపల్లి : మండలంలోని బుదేరా చౌరస్తాలో మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహతో కలిసి పార్టీ శ్రేణులు సంబురాలు జరిపారు. టపాకాయలు పేలుస్తూ.. మిఠాయిలు తినిపించుకు న్నారు. అనంతరం దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. ఇకమీ దట ఈ విజయ పరంపర కొనసాగుతూనే ఉంటుందని కర్ణాటక తరహాలో మన తెలంగాణలో కూడా కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందన్నారు. కాగా రాత్రిపూట గ్రామాల్లో సంబురాలు జరుపుకోవాలని మండల అధ్యక్షుడు సతీష్ ఆయా గ్రామ కమిటీలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అమీన్‌పూర్ : బీజేపీ పార్టీని మట్టికరిపించి అధికారం దిశగా కాంగ్రెస్ పార్టీ వస్తున్న సందర్భంగా అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ చౌరస్తాలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా కాట సుధా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. కర్ణాటకలో బీజేపీ కుట్రలను ప్రజలు తిప్పికొట్టారని, ఈ విజయం కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చిందని, తెలంగాణలోను స్పష్టమైన మెజారిటీతో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ శశిధర్ రెడ్డి, మున్నా, నాయకులు సుధాకర్ యాదవ్, మన్నె రవీందర్, సలీమ్, ఈశ్వర్ రెడ్డి, రమేష్ యాదవ్, సత్యనారాయణ, మహేష్, విజయ్, గోపాల్ రెడ్డి, సిద్దు, శ్రీనివాస్, ఎల్లయ్య, గోపాల్ రెడ్డి, క్రిష్ణ, రాములు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : మండల పరిధిలోని మీర్జాపూర్ గ్రామంలో హద్నూర్ పీఏసీఎస్ చైర్మెన్ జగనాథ్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, విలాస్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సంబురాలు జరిపారు. టపాకాయలు పేల్చుతూ.. మిఠాయిలు పంచుకున్నారు. అలాగే గంగ్వార్ కూడలిలో కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు టపాకాయలు కాలుస్తూ సంబురాలు జరిపారు. అంబద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం మిఠాయిలు తినిపించుకున్నారు. కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు మెటల్ కుంట తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు బలరాం రెడ్డి, విఠల్, రాములు, డాక్టర్ అశోక్, మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కార్యకర్తలు ఉన్నారు.

జిన్నారం : మండల పరిషత్ అధ్యక్షులు దమ్మగౌని రవీందర్‌గౌడ్, ఉపాధ్యక్షులు గంగు రమేష్, సోలక్‌పల్లి సర్పంచ్ దాసరి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించి విజయోత్సవ సంబురాలు జరుపుకున్నారు. పార్టీ శ్రేణులు టపాకాయలు కాల్చుతూ, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. మార్పు కోరుకున్న కర్ణాటక ప్రజలు కాంగ్రెస్కు సంపూర్ణ మె జారిటీ అందించి బీజేపీకి గుణపాఠం చెప్పారన్నారు. పంతులు సత్యానారాయణ, ఆది మల్లేశ్, భాస్కర్, విష్ణు మూర్తి, వై.నరేందర్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు కాటా శ్రీనివాస్‌గౌడ్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద సంబురాలు



నవతెలంగాణ-సంగారెడ్డి

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుపొందడంతో సంగారెడ్డిలో కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద సంబరాలు జరుపుకున్నారు. స్వీట్లు పంచుకుని బాణసంచా కాల్చారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షురాలు నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.. బీజేపీ మత రాజకీయాలను కర్ణాటక ప్రజలు తిరస్కరించారన్నారు. భారీ విజయాన్ని అందించిన కర్ణాటక ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాహుల్ గాంధీ, నాయకత్వంలో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ గెలుపొందుతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. రాబోయే తెలంగాణలో అసెంబ్లీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తోపాజి అనంత కిషన్, బుచ్చి రాములు, జార్జ్, శ్రీనివాస్, రాజు, అరుణ్‌కుమార్, ఆంజనేయులు, తాహెర్ పాషా, యాదగిరి, నవాజ్, ఆరిఫ్, సునీల్ పాల్గొన్నారు.



న్యాల్‌కల్



అమీన్‌పూర్



న్యాల్‌కల్



జిన్నారం

కార్యకర్తలను కంటికి రెప్పలే కాపాడుకుంటాం



నవతెలంగాణ-కోహిర్

కార్యకర్తలను కంటికి రెప్పాలే కాపాడుకుంటామని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. మండల పరిధిలోని ఎస్ఎస్ ఫంక్షన్‌హాల్లో శనివారం బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, ఎంపీ బి.బి పాటిల్, డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివ కుమార్, సీడీసీ చైర్మెన్ ఉమకాంత్ పాటిల్, ఆత్మ కమిటీ చైర్మెన్ పెంటారెడ్డి, మైనారిటీ కమిషన్ మెంబర్ మొహమ్మద్ తన్వీర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కార్యకర్తలే పార్టీకి పట్టుగొమ్మలు అని.. వారిని కంటికి రెప్పాలే కాపాడుకుంటాం అన్నారు. మరోసారి అధికారం బీఆర్ఎస్ దే అని.. కార్యకర్తలు ఇంటింటికి తిరిగి అభివృద్ధి-సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని మండల నాయకులకు సూచించారు. కోహిర్ బీఆర్ఎస్ కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనడం సంతోషంగా ఉంద న్నారు. ఆత్మీయ సమ్మేళనాలు నాయకులు, కార్యకర్తల మధ్య అనుబంధాన్ని పెంచుతాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నర్సింలు యాదవ్, ఎస్సి ఎస్టీ విజిలెన్స్ మెంబర్ బంటు రామకృష్ణ, జహీరాబాద్ మండల అధ్యక్షులు రాములు యాదవ్, ఇప్పెపల్లి పీఏసీఎస్ చైర్మెన్ దాసరి మచ్చందర్, టౌన్ అధ్యక్షులు వహీద్, సర్పంచ్ ఫోర మ్ అధ్యక్షులు రవి కిరణ్, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా ప్రారంభమైన మెథడిస్ట్ జాతర

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ పట్టణంలోని అల్లిపూర్‌లో గల మెథడిస్ట్ చర్చి నందు జాతర ఉత్సవం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. శుక్రవారం రాత్రి జెండా పండుగతో ప్రారంభమైన జాతరకు ఎమ్మెల్యే మాణిక్యరావు, టీపీసీసీ నాయకులు వైనరోత్తం, రాష్ట్ర మైనారిటీ కమిషన్ సభ్యులు మహమ్మద్ తనివిర్‌లు కలసి ప్రారంభించారు. జహీరాబాద్ పట్టణంలోని గార్డెన్ నగర్, అల్లిపూర్ రెవ. జిబి గార్డెన్ మెమోరియల్ మెథడిస్ట్ సెంట్రల్ చర్చ ఆవరణంలో నిర్వహిస్తున్న మెథడిస్ట్ 91వ ఉజ్జీవ సభల జాతరకు సంబంధించి మాట్లాడుతూ.. గత 90 ఏండ్లుగా ఈ జాతర నిర్వహిస్తున్నారన్నారు. 3 రోజుల పాటు ఈ జాతర జరుగుతుందన్నారు. ఈ జాతరకు జహీరాబాద్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి జండా ఊరేగింపుతో వచ్చి దేవుణ్ణి మహిమ పరచడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారి కే.ఎల్ జాన్ వెస్లీ, Asst.పాస్టర్ ఇజ్రాయేల్, లే లీడర్ సరీన్ జాన్, సెక్రటరీ రవి కుమార్, మెథడిస్ట్ సెంట్రల్ చర్చ ట్రెజరర్ వినయ్ కుమార్, మిథున్ రాజ్, ఇజ్రాయేల్ బాబీ, అనంత్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కోర్టు వివాదంలో ఉన్న భూముల్లో నిర్మాణాలు చేపటొద్దు



నవతెలంగాణ-అమీన్‌పూర్

కోర్టు వివాదంలో ఉన్న భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేయొద్దని సంగారెడ్డి ఆర్డీవో నగేష్ హెచ్చరించారు. అమీనపూర్ మండలంలోని ఐలాపూర్, ఐలాపూర్ తాండా పంచాయతీ పరిధిలో వివాదంలో ఉన్న భూముల్లో చేసిన అక్రమ నిర్మాణాలను ఆర్డీవో నగేష్ ఆధ్వర్యంలో శనివారం తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి అధికారులు పోలీసు బందోబస్తుతో కూల్చివేశారు. అదేవిధంగా బీరంగూడ - కిష్టారెడ్డిపేట ప్రధాన రహదారిలో ఉన్న షెడ్డులను కూడా కూల్చివేశారు. ఈ అక్రమ నిర్మాణాల కూల్చివేతల్లో 17మంది తహశీల్దార్లు, 13 మంది డిప్యూటీ తహశీల్దార్లు, 13మంది రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, 78 మంది పంచాయతీ కార్యదర్శులు, 13 మంది ఎంపీఓలు, 14 మంది సీఐలు, 26 మంది ఎస్ఐలు, నలుగురు డీఎస్పీలు, డిఎల్పిఓ, 18 జెసిబిలు, 200 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఆర్డీవో నగేష్ మాట్లాడుతూ.. కోర్టు వివాదం భూములు, ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టడం చట్ట విరుద్ధమన్నారు. చట్టానికి వ్యతిరేకంగా అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారిపైనైనా కఠిన చర్యలు తప్పవని అన్నారు. అక్రమ నిర్మాణాలు చేపడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. స్థానిక ప్రజలు భూములు కొనుగోలు చేసే ముందు అన్ని సరైనవిగా ఉంటేనే కొనుగోలు చేసి నిర్మాణాలు చేపట్టాలని, చట్ట విరుద్ధంగా ఉన్న భూములను కొనుగోలు చేసి మోసపోవద్దని ఆర్డీవో సూచించారు.

ఊట్లలో ఘనంగా ముగిసిన అయ్యప్ప ఉత్సవాలు

నవతెలంగాణ-జిన్నారం



మండలంలోని ఊట్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు అంగరంగ వైభవంగా ముగిసాయి. మూడ్రోజులుగా కొనసాగిన అయ్యప్ప స్వామి ఉత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు, ప్రజా ప్రతినిధులు హాజరై పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఆలయ కమిటీ, గ్రామస్తుల ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజను వీరయ్య గురుస్వామి ,ఆలయ పూజారి శ్రీకాంత్ పంతులు కన్నుల పండుగ నిర్వహించారు. ఈ మహా పడి పూజ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, జిన్నారం మండల పరిషత్ మాజీ అధ్యక్షురాలు మాజీ ఎంపీపీ కుంచాల నిర్మల దంప తులు ప్రత్యేకంగా హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. ఊట్ల, దాదిగూడ, రాంనగర్ కాలనీ ప్రజలు అయ్యప్ప మహా పడిపూజలో పాల్గొని తమ మొక్కులను చెల్లించు కున్నారు. జిన్నారం గ్రామానికి చెందిన శ్రీరామ అయ్యప్ప భజన మండలి నిర్వాహకుడు వడ్ల నగేష్ బృందం ఆలపి ంచిన అయ్యప్ప పాటలు మహా పడిపూజ లో పాల్గొన్న పలు వురిని విశేషంగా అలరించాయి అలరించాయి. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ కొరివి ఆంజనేయులు, మాజీ సర్పంచ్ జింకల శివ రాజ్, గ్రామస్తులు జహంగీర్ రెడ్డి, జింకల శ్రీనివాస్, ఎం రమేష్, సురేష్, విట్టు, మహేందర్ యాదవ్, నర్సింగరావు, బి. శ్రీనివాస్, హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ యాదగిరి, గ్రామస్తులు పాల్గొన్నారు. ఉత్సవాలను విజయవంతం చేసి నందుకు సర్పంచ్ ఆంజనేయులు, ఆలయ కమిటీ ప్రతినిధులు గ్రామస్తులకు,నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

మెడికల్ వేస్టేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఇక్కడొద్దు



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట ప్రాంతంలోని మద్దికుంట గ్రామ శివారులో ఏర్పాటుకు తలపెట్టిన బయో మెడికల్ వేస్ట్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను తక్షణమే ఉపసంహరించుకొని.. జన ఆవాసాలు లేని ప్రాంతంలో ఆ ప్లాంట్‌ను పెట్టాలని సీపీఐ(ఎం) సదాశివపేట ఏరియా కార్యదర్శి వి.ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. ప్రజలకు హాని కలిగించే ఈ ప్లాంట్‌ను వ్యతిరేకిస్తున్నామన్నారు. స్థానిక సదాశివపేట పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మద్దికుంట గ్రామ శివారులో తలపెట్టిన బయో మెడికల్ వేస్టేజ్ ప్లాంటతో.. మద్దికుంట తంగడపల్లి సూరారం, నీలిగిరిపేట గ్రామాలకు దుర్వాసన వ్యాపించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతారన్నారు. చుట్టుపక్కల ఉన్న చెరువుల మొత్తం కలుషితం అవుతాయన్నారు. గ్రామ ప్రజలకు సమాచారం ఇవ్వకుండా ప్రజాభిప్రాయ సేకరణ ప్రభుత్వం నిర్వహించి.. ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు చేయడం పూర్తిగా ప్రజలకు విరుద్ధమన్నారు. ఈ ప్రాంత రైతులు ప్రతీయేడు రెండు రకాల పంటలను పండిస్తున్నారని.. ఈ ప్లాంట్ గనుక వస్తే చుట్టు పక్కల రైతులకు చాలా ఇబ్బంది వచ్చే పరిస్థితి ఉందన్నారు. ఈ ప్లాంట్‌ను ఎలాంటి జన ఆవాసాలు లేని ప్రాంతంలో, గుట్ట ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలన్నారు. వెంటనే ప్రభు త్వం ఈ ప్లాంట్ ఏర్పాటు ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు టీ. భూషణం, ఏసోబు, మల్లేశం, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.


సకాలంలో ఉపాధి వేతనాలు చెల్లించాలి

- పని దినాలు 200కి పెంచి, రోజువారి కూలీ రూ.600 ఇవ్వాలి
- వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు



నవతెలంగాణ-మునిపల్లి

ఉపాధి హామీ కూలీలకు సకాలంలో డబ్బులు చెల్లించాలని వ్యవసాయ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి. కుమార్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధి హామీ పని ప్రదేశాలను సందర్శించి ఆయన మట్లాడారు. రెక్కాడితే గాని డొక్కాడని పేద ప్రజలైన ఉపాధి హామీ కూలీలకు గత నాలుగు నెలల నుంచి డబ్బులు వేయకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. పదిహేను రోజుల్లో ఉపాధి హామీ పనుల డబ్బులు పంపకపోతే వారి వేతనాల్లో నుండి కోత విధించి కూలీలకు చెల్లించాలని చట్టంలో ఉందని గుర్తు చేశారు. వెంటనే బకాయిలో ఉన్న డబ్బులను చెల్లించాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా కూలీలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.




ఈ విషయమై ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ బాలయ్యను వివరణ కోరగా.. మార్చి 20 వరకు బిల్లులు వచ్చాయని.. వాటిని వెనువెంటనే బిల్లు చేస్తునాం.. కానీ సెంట్రల్ నుంచి అమౌంట్ రిలీజ్ కాలేదన్నారు. 15 రోజుల్లో పేమెంట్ చేయకపోతే.. డిలే కాంప్రేట్ కింద తమపై 0.01శాతం కింద చార్జెస్ ఉంటుందని.. మూడు రోజుల్లో (బుధవారం) వరకు పేమెంట్ చేస్తామన్నారు. చేసిన తర్వాత కూడా పేమెంట్ రాకపోతే అది ప్రభుత్వం బాధ్యత అన్నారు. 67 ఏళ్ల నుండి టెంట్లు కొత్తవి ఇవ్వలేదని.. 2014లో కొత్తగా టెంట్లు ఇచ్చామని సుమారుగా 20 మందికి ఒకటి టెంట్ చొప్పున.. ఒక గ్రామానికి 10 నుండి 16 టెంట్లు ఇచ్చామన్నారు. గడ్డపార, తట్టా, గంపకు రూ.3 వచ్చేవని.. అన్ని అలెవన్సుల కింద రూ.48 వచ్చేవన్నారు. సుమారుగా సంవత్సరం నుంచి ఉపాధి హామీ పనులను సెంట్రల్ గవర్నమెంట్ ఆధీనంలోకి తీసుకున్నదని.. అయితే ప్రభుత్వం నుంచి ఇప్పుడు ఎలాంటి చార్జెస్ ఇవ్వట్లేదన్నారు.

కాగా ఇదివరకు వచ్చే అలవెన్స్‌లు అన్నింటినీ తిరిగి ఇవ్వాలని ఉపాధి హామీ కూలీలు కోరుతున్నారు. ఎండ అధికంగా ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని.. పని ప్రదేశంలోకనీస సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఘనంగా ఈదమ్మ జాతర

నవతెలంగాణ-ఝరాసంగం



మండల పరిధిలోని ఎల్గోయి గ్రామంలో గత రెండ్రోజులుగా ఈదమ్మ గ్రామ దేవత ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. శనివారం అమ్మవారికి కుంకుమార్చన, అభిషేకం, పూజలు నిర్వహిం చారు. ఉదయం నుండి భక్తులు అమ్మవారి చుట్టూ ప్రదక్షిణలు చేసి నైవేద్యాలు సమర్పించారు. గ్రామ పూర విధుల నుండి ఎడ్ల పండ్లకు వైభవంగా అలంకరించి డప్పు చప్పులతో ఆలయం చుట్టూ ఊరేగించారు. కర్ణాటక,నారాయణఖేడ్, ఇతర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో ఉత్సవంలో పాల్గొన్నారు. గత రెండు రోజులుగా ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం గ్రామం నుండి ఆలయం వరకు బోనాలు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా స్థానిక ఎస్ఐ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఓం ప్రకాష్ పాటిల్, ఎంపీటీసీ సంగీత - గుండప్ప, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


వికలాంగుడికి ఆనంద్ కృష్ణారెడ్డి చేయూత

నవతెలంగాణ-బిడిఏబొల్లారం



బొల్లారం మున్సిపల్ ప్రాంతానికి చెందిన మధు అనే వికలాంగుడికి బీజేపీ బొల్లారం మున్సిపల్ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి చేయూతను అందించారు. ప్రతి నెల 25 కిలోల బియ్యం అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు. ఈ సందర్భంగా ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. పేద వాళ్లకు సాయం చేయడానికే తాను రాజకీయాల్లోకి వచ్చానన్నారు. తనకు ఓట్లు ముఖ్యం కాదని.. మనిషిని మనిషిగా చూస్తూ.. సాయపడడమే తనకు తన తల్లిదండ్రులు నేర్పిన సంస్కృతి అన్నారు. కుల, మతాలకు అతీతంగా అందరికీ అండగా ఉంటానన్నారు.

నవతెలంగాణ 3
మెదక్
ఆదివారం 14 మే 2023



మూఢనమ్మకాలపై పోలీస్ కళాబృందం మేలుకొలుపు ప్రదర్శన



నవతెలంగాణ-వెల్దుర్తి

జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ వారి ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి మండల పరిధిలో రామయపల్లి గ్రామంలో పోలీస్ కళాబృందం మేలుకొలుపు ప్రదర్శన ఇవ్వడం జరిగిందని వెల్దుర్తి ఎస్ఐ మధుసూదన్ గౌడ్ శనివారం తెలిపారు. మేలు కొలుపు పోలీస్ కళాబృందం వారిచే ప్రజలకు రోడ్డు ప్రమాదాలు సైబర్ క్రైమ్ మూఢనమ్మకాలపై అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరించినట్లయితే పోలీస్ వారి దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఒకరిపై ఒకరు సదాభిప్రాయంతో నడుచుకోవాలన్నారు. ఈర్ష ద్వేషాలు మాని ఒకరిపై ఒకరు ప్రేమానురాగాలతో ఉన్నట్లయితే జీవితం సజావుగా సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారాయణ కిషన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌సీఐ బియ్యాన్ని పరిశీలించిన సివిల్ సప్లై టెక్నికల్ అధికారులు



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్‌లోని మార్కెట్ యార్డ్‌లో గల గోదాంలో నిల్వ ఉన్న ఎఫ్‌సీఐ బియ్యాన్ని సివిల్ సప్లై టెక్నికల్ అధికారులు పరిశీలించారు. శనివారం నర్సాపూర్ గోదాంలో గల నిల్వ ఉన్న బియ్యాన్ని హైదరాబాద్ నుంచి వచ్చిన సివిల్ సప్లై టెక్నికల్ అధికారులు మల్లారెడ్డి, ఎం శ్రీనివాస్, నరసింహారావు, జి.రామ్ చందర్ సాంకేతిక నిపుణులు బియ్యం శాంపిల్స్ సేకరించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సాపూర్‌లో నిలువ ఉన్న బియ్యాన్ని క్వాలిటీ కంట్రోల్ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారన్న ఆరోపణలతో సివిల్ సప్లై కమిషనర్ ఆదేశాల మేరకు నర్సాపూర్‌లో గల గోదాంలో బియ్యాన్ని పరిశీలించడానికి వచ్చినట్లు తెలిపారు. ఈ బియ్యాన్ని శాంపిల్స్ స్వీకరించి సివిల్ సప్లై ల్యాబ్‌కు పంపించడం జరుగుతుందని వారు తెలిపారు. ల్యాబ్‌లో పరీక్షలు నిర్వహించిన అనంతరం జిల్లా అధికారులకు నివేదిక పంపి తదుపరి చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు.

సీఎంఆర్ఎఫ్ నుంచి ఎల్వోసీ మంజూరు



నవతెలంగాణ-నిజాంపేట

గుండెలో రంధ్రంతో హృదయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న నిజాంపేట్ మండల కేంద్రానికి చెందిన నాగరాజు కుమార్తె శ్రీనిత్యకు సీఎంఆర్ఎఫ్ నుంచి రూ.1,50,000ల ఎల్వోసీని ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి మంజూరు చేయించారు. ఈ సమస్య గురించి నిజాంపేట్ జడ్పీటీసీ విజయ్ కుమార్ ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి సీఎంఆర్ఎఫ్ నుంచి ఎల్ఓసీని మంజూరు చేయించారు. ఈ సంబంధిత ఎల్ఓసీను హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో సంబంధిత బాధితురాలి తండ్రి నాగరాజు కు ఎమ్మెల్సీ అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పంజా విజయ్ కుమార్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు జిపి స్వామి, తాడం శ్రీకాంత్, వొజ్జ నాగరాజు ఉన్నారు.

క్రీడా నైపుణ్యం కోసమే వేసవి శిక్షణ శిబిరాలు

- ఎంపీపీ మంజుల కాశీనాథ్



నవతెలంగాణ-కొల్చారం

క్రీడా నైపుణ్యం కోసమే వేసవి శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు కొల్చారం మండల పరిషత్ అధ్యక్షురాలు కోరబోయిన మంజుల కాశీనాథ్ అన్నారు. శనివారం కొల్చారం మండలం రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమ్మర్ హాకీ కోచింగ్ క్యాంప్‌ను గ్రామ సర్పంచ్ బండి సుజాత రమేష్, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డితో కలిసి ఆమె ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడారు క్రీడాకారులకు క్రీడా నైపుణ్యం పెంపొందించేందుకే రాష్ట్ర ప్రభుత్వం వేసవిలో గ్రామీణ ప్రాంతాలలో శిక్షణ క్రీడా శిబిరాలు ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ శిక్షణ శిబిరాలను విద్యార్థులు సకాలంలో ఉపయోగించుకొని క్రీడలో నైపుణ్యం కనబరచాలని విద్యార్థులకు సూచించారు. అలాగే వేసవి శిక్షణ శిబిరం 30 రోజుల పాటు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గోకని మాధవి రాజాగౌడ్, విద్య కమిటీ చైర్మన్ మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీటీసీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకుని పెళ్లిరోజు వేడుక



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి గ్రామ బీఆర్ఎస్ నాయకుడు జి పి స్వామి పెళ్లిరోజు వేడుకలను జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్, చల్మెడ సర్పంచి నరసింహారెడ్డి, నార్లాపూర్ ఎంపీటీసీ రాజిరెడ్డి, నిజాంపేట మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జాల పోచయ్య, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, ఎమ్మార్పీ అధ్యక్షుడు గరుగుల శ్రీనివాస్, తాడెం శ్రీకాంత్, చల్మెడ ఉపసర్పంచ్ రమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సోమన్నగారి లక్ష్మక్క ద్వితీయ వర్ధంతి

- లక్ష్మక్క సేవలు మరువలేనివి : మండల కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-చిలిపిచేడ్

కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ కార్యదర్శి దివంగత సోమన్నగారి లక్ష్మక్క ద్వితీయ వర్ధంతి మండల కేంద్రమైన చిలిపిచేడులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో నర్సాపూర్ నియోజకవర్గ నుంచి ఉన్నతమైన పాత్ర వహించిన ఉద్యమ నాయకురాలు తగిన గౌరవం దక్కకపోవడంతో కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. సోమన్న గారి లక్ష్మక్క సేవలు నియోజకవర్గంలో ఎన్నో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బెస్త సుధాకర్, చిలిపిచెడు గ్రామ అధ్యక్షులు నర్సింలు, గోవర్ధన్ రెడ్డి, భగవంతు రెడ్డి, రాఘవులు, చీమల మల్లేశం, విఠల్ గౌడ్, సంతోష్, రామ్ చందర్ రెడ్డి, బిక్షపతి, ప్రభాకర్, వినయ్, రవి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు జెడ్పీటీసీ ఆర్థిక సాయం



నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండలంలోని పలు బాధిత కుటుంబాలను జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా పరామర్శించి తన వంతు ఆర్థిక సాయం అందజేశారు. శనివారం మండల కేంద్రమైన పెద్ద కొల్ల బాబు అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం, నెలకు సరిపడు నిత్యవసర సరుకులు అందజేశారు. మండల పరిధిలోని వెంకయ్య తండాకు చెందిన నిరుపేద బానోత్ ఘాటి రామ్ కుటుంబాన్ని పరామర్శించి ఐదువేల ఆర్థిక సాయం అందజేశారు. అదె తండాకు చెందిన నునావత్ దేవన్ కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో శివంపేట సర్పంచి పత్రాల శ్రీనివాస్ గౌడ్, నాయకులు పోచ గౌడ్, బిక్షపతి, తదితరులు ఉన్నారు.

దివంగత నేతకు నివాళి



నవతెలంగాణ - కొల్చారం

దివంగత నేత టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి సోమన్నగారి లక్ష్మి వర్ధంతి శనివారం మండల కేంద్రం కొల్చారంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ మాట్లాడారు. నాటి తెలంగాణ ఉద్యమం నుంచి అలుపెరుగని పోరాటాలు చేసి కాంగ్రెస్ పార్టీకి ఎనలేని కృషి చేసిన సోమన్నగారి లక్ష్మక్క ప్రజల మధ్య లేకపోవడం బాధాకరమైన విషయన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎనలేని సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల గుండెల్లో నిలిచిపోయి పార్టీ అభివృద్ధికి ఆహర్నిశలుగా కృషి చేశారని గుర్తు చేశారు. అలాంటి నాయకురాలు నేడు ప్రజల మధ్య లేకపోవడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. అంతకు ముందు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీసెల్ జిల్లా కార్యదర్శి మరెళ్ళి అనిల్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మల్లేశం, వెల్మకన్నె ఎల్లేశం, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడపడుచుల పెద్దన్న బండారి గంగాధర్



నవతెలంగాణ -నర్సాపూర్

శివంపేట మండల పరిధి లోని పిల్లుట్ల గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు బీఆర్ఎస్ పార్టీ మండల కోశాధికారి బండారి గంగాధర్ పేదింటి ఆడపడుచుల వివాహాలకు పుస్తె మట్టెలు అందజేస్తూ పెద్దన్నగా నిలుస్తున్నారు. శనివారం సంగారెడ్డి జిల్లా కానుకుంట గ్రామానికి చెందిన నాగమణి స్వామి దంపతుల కూతురు సంధ్య వివాహానికి బండారి గంగాధర్ పుస్తెమట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేశం, గొల్ల శ్రీశైలం తదితరులు ఉన్నారు.

అంబరాన్నంటిన కాంగ్రెస్ సంబరాలు











నవతెలంగాణ-మెదక్ టౌన్

కర్నాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాల్లో ఎన్నిక కావడంతో మెదక్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో టపాకాయలు కాల్చి, స్వీట్స్ పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కర్నాటకలో కాంగ్రెస్‌కు స్పష్టమైన మెజారిటీ రావడంతో రాబోయే రోజుల్లో దేశ వ్యాప్తంగా కూడా కాంగ్రెస్ పార్టీ పవనాలు వీచే అవకాశం ఉందన్నారు. మోడీ ఇన్ని రోజులు ప్రజలకు అబద్దాలు చెప్పి, మతాల మధ్య, కులాల మధ్య చిచ్చురేపుతూ పబ్బం గడిపారన్నారు. నేడు వాటన్నింటినీ ప్రజలు పక్కనపెట్టి కాంగ్రెస్ పార్టీకి పట్టంకట్టారని తెలిపారు. ఇకనైనా కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ నాయకులు మామిళ్ల ఆంజనేయులు, పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు కౌన్సిలర్ రాజలింగం, మంగ మోహన్, లాలూ భాయ్, శ్రీనివాస్, అహేమద్, చందు గౌడ్, సూఫీ, మహేందర్ రెడ్డి, అమీర్, అదిల్ మహేష్, దేవి ప్రసాద్, సంజీవ్, గణేష్, సూర్య ప్రభాకర్ దాస్, ముజాంబిల్, ఇతరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-నార్సింగి

కర్నాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం దేశంలో మార్పు జరిగేందుకు సంకేతమని డీసీసీ నాయకులు ఈరప్ప యాదగిరి యాదవ్ అన్నారు. నార్సింగి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రతో భారతీయ జనతా పార్టీ కర్నాటక రాష్ట్రంలో నాటిన మత విద్వేష బీజాన్ని కూకటి వేళ్లతో సహా పీకి వేశారన్నారు. ఇది దేశ రాజకీయాల మార్పునకు నాంది అని, తెలంగాణ రాష్ట్రం లో కూడా కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. కర్నాటక ప్రజల తీర్పుపై హర్షిస్తున్నామని వారికి తాను ధన్య వాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ సమావేశంలో యాద గిరి యాదవ్ తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నర్సాపూర్

కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక అసెంబ్లీ స్థానాలు గెలవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, శనివారం నర్సాపూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాసులు కాలుస్తూ, ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు. కర్నాటక తరహాలో తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడ్, రవీందర్ రెడ్డి, నాయకులు మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, దశరథ గౌడ్, రాధాకృష్ణ గౌడ్, శ్రీశైలం, ఎద్దు మల్లేశం, రిజ్వాన్, ఉన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

కర్నాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీ తో సాధించడం పట్ల నార్సింగి కాంగ్రెస్ శ్రేణులు విజయోత్సవాలను ఘనంగా నిర్వహించారు. కర్నాటకలో బీజేపీపై కాంగ్రెస్ పార్టీ గెలిచిన సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు అకుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణలో రాబోయే ది కూడా కాంగ్రెస్ పార్టీ అని ఆకుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వినోద్, పట్టణ అధ్యక్షులు రవీందర్, మండల్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ శ్రీధర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి, శివునార్ పట్టణ అధ్యక్షుడు పాష్, శంకర్ నాయక్, గోపాల్ , అన్వర్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హవేలి ఘనపూర్

కర్నాటక రాష్ట్ర ఎన్నికలు కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించడంతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు శనివారం విజయోత్సవాలు చేసుకున్నారు. చౌరస్తాలో బాణసంచా కాల్చి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బీజేపీని రాబోయే ఎన్నికల్లో ఓడించడానికి ప్రజలు సమయత్తమయ్యారన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్రతో ప్రజలు మేల్గొన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడతారని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వానికి బిజెపి పార్టీకి వచ్చే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అదిల్ పాషా, మహేష్, మల్లారెడ్డి, సూర్య, గణేష్ గోపి, శ్రీనివాస్, శంకర్ సత్యనారాయణ, ప్రతాప్, సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

కర్నాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం పట్ల శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున సంబరాలు నిర్వహించుకున్నారు. టపాసులు పేల్చి సీట్ల పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. తెలంగాణలో రానున్న ఎన్నికల్లో విజయ డంక మోగించడం ఖాయమన్నారు. బీజేపీ పాలిత ప్రాంతాల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం తధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ సబ్బండ వర్గాలను చేరదీసి హక్కుల చేర్చుకునే పార్టీ అన్నారు.

నవతెలంగాణ-చేగుంట

కర్నాటకలో కాంగ్రెస్ గెలుపొందిన సందర్భంగా శనివారం చేగుంట మండల కాంగ్రెస్ నాయకులు గాంధీ చౌరస్తా వద్ద భారీ ఎత్తున బాణాసంచాలు కాలుస్తూ స్వీట్లు పంచుతూ పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. తిరిగి తెలంగాణ రాష్ట్రంలో కూడా పిసిసి అధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండా ఎగరవే స్తామని నాయకులు కార్యకర్తలు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆగం కాశ బోయిన శ్రీనివాస్, గణేష్, వడ్ల నవీన్, స్టాలిన్ నర్సింలు, కొండి శ్రీనివాస్, మాసాపేట శ్రీను ,కాశ బోయిన మహేష్, గరిజల కుమార్, మద్దూరి రాజు, స్వామి, పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ





నవతెలంగాణల-మెదక్ టౌన్

జూనియర్ పంచాయతీ కార్యదర్శి బైరి సోనీ మృతికి సంతాపంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలో కోదండ రామాలయం నుంచి శివాజీ చౌరస్తా వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరి వల్లనే పంచాయతీ కార్యదర్శి సోనీ ఆత్మహత్య చేసుకున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ అన్నారు. సోని ఆత్మకు శాంతి కలగాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా కళ్ళు తెరిచి జూనియర్ పంచాయతీ కార్యదర్శుల డిమాండ్లను నెరవేర్చాలని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ మధు, సీనియర్ రాష్ట్ర నాయకులు రఘువీరా రెడ్డి, జిల్లా కార్యదర్శి నాగరాజు, పట్టణ అధ్యక్షుడు ప్రసాద్, పాపన్నపేట మండల అధ్యక్షులు సంతోష్ చారి, కల్కి నాగరాజు, సుంకోజి రాజు, అయితారం సంగీత, శివ, సతీష్, భాను, ఆకుల రాము తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సంగారెడ్డి

బైరి సోనీ ఆత్మహత్యకు కారణం రాష్ట్ర ప్రభుత్వానిదేనని బీజేపీ జిల్లా అధ్యక్షులు ఎం. నరేందర్ రెడ్డి అన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో ఐబి ముందు అమరవీరుల స్తూపం వద్ద పంచాయతీ కార్యదర్శి బైరి సోనీ మృతి పట్ల శనివారం సాయంత్రం కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. అనంతరం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ భద్రత కోసం ఉద్యమిస్తూ ఉంటే జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు నోటీసులు ఇవ్వడంతో ఆత్మస్థైర్యం కోల్పోయి ఆత్మహత్య చేసుకున్న బైరిసోనికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. సోని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. పంచాయతీ కార్యదర్శుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు హన్మంతు రెడ్డి, దేవేందర్ గౌడ్, ఎడ్ల రమేష్, రవి శంకర్, నాయికోటి రమేష్, మురళీధర్ రెడ్డి, పోచారం రాములు, నర్సారెడ్డి, గొల్ల మల్లేశం, మందుల నాగరాజ్, అశ్వాంత్, ఆకుల సాయి కుమార్, లక్ష్మి, ఈశ్వరి, సుబ్బలక్ష్మి, క్రిష్ణగౌడ్, తదితరులు ఉన్నారు.

తండా ప్రజల నీటి సమస్యను తీర్చిన జెడ్పీటీసీ



నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని రెడ్యా తండాకు చెందిన ప్రజలు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నార ని తెలుసుకున్న జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా రూ.30 వేల సొంత నిధులతో బోరు మోటర్ వేయించి నీటి సమస్యను తీర్చారు. నీటి సమస్యను తీర్చినందుకు జెడ్పీటీసీ పబ్బమహేష్ గుప్తకు తండా ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు నాయక్, ఎంపీటీసీ లక్ష్మీ లక్ష్మణ్, ఉప సర్పంచ్ జగన్, తాండ ప్రజలు భాస్కర్ నాయక్, మహేందర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని రేణుక మాత ఫంక్షన్ హాల్‌లో శనివారం గ్రామాని కి చెందిన కొమ్మాట బాబు కుమార్తె జయంతి వివాహానికి మాజీ మంత్రి షబ్బీర్ అలీ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి,లు హాజరై నూతన వధూవరును ఆశీర్వదించారు. అనంతరం కర్నాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పట్ల మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో టపాకాయలు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పట్ల ఆదరణ చూపిన కర్నాటక ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికలలో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కే బ్రహ్మరథం పడతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం మండలకాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు రమావత్ వినోద్ పెళ్లిరోజు సందర్భంగా కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ చైర్మన్ ఇంద్రకరణ్ రెడ్డి, బిక్కనూర్ మాజీ ఎంపీపీ సుదర్శనం, మండల అధ్యక్షులు లింగం గౌడ్, జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, పట్టణ అధ్యక్షులు నసీరుద్దీన్, ఉపాధ్యక్షులు మారుతి, కాకి రాజయ్య,భూమా గౌడ్, మహేష్ , వోజ్జా రాజు, రమావత్ రాజు, కాంగ్రెస్ నాయకులు పంపరి సత్తయ్య కిషన్ గోపాల్ బాల్య తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి



- డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్

నవతెలంగాణ-దౌల్తాబాద్

ధాన్యం కొనుగొలును వేగవంతం చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. దౌల్తాబాద్ మండల పరిధిలోని సూరంపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చి 25 రోజులు దాటుతున్న కొనుగోలు చేయడం లేదని శంకర్‌కు రైతులు విన్నవించారు. తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలు అమలు కాలేదన్నారు. యద్ధప్రతిపాదిక కొనుగోలు చెసి రైతులను అదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వేణు,సాయిలు,లాలు తదితరులు పాల్గొన్నారు.

కర్నాటక ప్రజలకు జేజేలు

హిందు మతోన్మాద బీజేపీని కర్నాటక ప్రజలు మట్టికరిపించడం పట్ల డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ జేజేలు పలికారు. మోడి, షాల ద్వయాన్ని ఓడించి దక్షణాదిలో బీజేపీకి అవకాశం లేదని నిరూపించారన్నారు.

సర్పంచ్ కేసు నమోదు చేయడం పట్ల హర్షం

సూరంపల్లి సర్పంచ్ అంయ్యంగారి నర్సింలుపై పోలీసు లు ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయడం పట్ల డిబిఎఫ్ హర్షం ప్రకటించింది. కేసులు పెట్టిస్తానని బెదిరింపులకు పాల్పడిన నిందితుడిపై కేసు నమోదు కావడం దళితుల విజయమన్నారు. ఎసిపి విచార పూర్తి చేసి అరెస్టు చేయాలని శంకర్ డిమాండ్ చేశారు.

వడ్ల కొనుగోలు కేంద్రాల సందర్శన



నవతెలంగాణ-నంగునూరు

మంత్రి హరీశ్‌రావు ఆదేశానుసారంగా శనివారం మండలంలోని రాజగోపాల్ పేట, ఖాతా, నాగరాజు పల్లి, అంక్షాపూర్ గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డిలు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండిన వడ్లను త్వరగా తూకం వేసి పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు ఏపీఎం ఆంజనేయులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఎస్సీల భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



- దళిత సంఘాల డిమాండ్

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

హవేలీ ఘనపూర్ మండలం ముత్తాయికోట గ్రామంలో ఎస్సీల భూమిని కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. శనివారం ముత్తాయి కోట గ్రామంలో ఎస్సీల భూమిపై కబ్జాదారుల అడ్డు తొలగించాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ముత్తయి కోట గ్రామానికి చెందిన మస్కూరి బాలమ్మ కుటుంబానికి చెందిన భూమిని కొందరు కుట్ర దారులు కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. అదే గ్రామానికి ఒకే కుటుంబానికి చెందిన వారు భూమి మాది అంటూ మస్కూరి బాలమ్మను కులం పేరుతో అసభ్యంగా దూషించారన్నారు. వారసత్వంగా వచ్చిన భూమి హక్కుదారులను బాధితులను అన్ని విధాల అణచివేత కక్షపూరితంగా వ్యవహరిస్తూ బాధితులను చంపుతామంటూ దాడికి పాల్పడిన వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. బెదిరింపులకు పాల్పడుతున్న ఎలబోయిన స్వామి, వెంకటేశం, సత్యం, అశోక్. ఇతర బీసీ కులానికి చెందిన నలుగురు గత నెల 12 మస్కూరి బాలమ్మ కుటుంబ సభ్యులపై దాడి చేశారన్నారు. దీంతో హవేలీ ఘనపూర్ పోలీస్ స్టేషన్‌లో బాధితులు చేసిన ఫిర్యాదు మేరకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. మస్కూరి బాలమ్మ పై అకారణంగా దాడి చేసిన నలుగురి నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని, దళిత సంఘాల, మాల మహానాడు, ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా నాయకులు బాలరాజ్, రామస్వామి, బిక్షపతి, భాస్కర్, ఎర్ర శంకర్, దేవయ్య , సంజీవులు డిమాండ్ చేశారు. గ్రామాల్లో సాంఘిక బహిష్కరణపై పోలీస్, రెవెన్యూ యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి అమాయక పేద ఎస్సీ ప్రజలను రక్షించి కాపాడాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగంపై ఉందన్నారు.

రైతులను మోసం చేస్తున్న రైస్ మిల్లర్

- అయోమయంలో అన్నదాతలు
- పట్టించుకోని అధికార యంత్రాంగం





నవ తెలంగాణ -దౌల్తాబాద్

మండల పరిధిలోని గోవిందా పూర్ గ్రామ రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. అన్నదాతల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రైతులు ఆరుగాలం కష్టం చేసి వ్యవసాయాన్ని చేసి కుటుంబాలను పోషించుకుందామని రైతు వ్యవసాయాన్ని సాగు చేసినప్పటికీ పకృతి వైపల్యం మూలంగా నోటికి వచ్చిన పంట సగానికి ఎక్కువ భాగం నేలపాలు అయింది. మిగిలిన వరి కోతను యంత్రల సహకారంతో పోతం చేసి, ఐకెపి ఆదేశాల మేరకు జల్లిపట్టి ఐకెపి కేంద్రాల ద్వారా ప్రభుత్వం నిబంధనల ప్రకారం 41. 450 గ్రాముల ధాన్యాన్ని రాయపోల్ మండల పరిధిలోని వీరభద్ర రైస్ ఏ.పీ 24 వై 6559 గల లారీని ఐకెపి అధికారులు తరలించగా సంచికి రెండు కేజీల వడ్లను ఉచితంగా ఇస్తేనే ధాన్యాన్ని దించుకుంటామని రైస్ మిల్లు యజమానుదారులు మొండికేశారు. రైతుల నోట్లో మట్టి కొడుతూ రైస్ మిల్లర్లు నిలువు దోపిడీ చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే రైస్ మిల్లర్ల యజమానులపై చర్యలు తీసుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు.

15 నుంచి సీఎం కప్ క్రీడలు

నవతెలంగాణ-రాయపోల్

ముఖ్యమంత్రి కేసీఆర్ కప్ క్రీడలు ఈనెల 15 నుంచి 17 వరకు నిర్వహిస్తున్నట్లు రాయపోల్ ఎంపీడీవో మున్నయ్య తెలిపారు. 15 సంవత్సరాల నుంచి 36 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళలు, పురుషులు ఈ క్రీడలలో పాల్గొనవచ్చన్నారు. వాలీబాల్, ఫుట్బాల్, కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్ తదితర క్రీడలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. 15 వ తేదీన వాలీబాల్, 16 వ తేదీన కబడ్డీ, ఫుట్బాల్, 17వ తేదీన ఖోఖో, అథ్లెటిక్స్ క్రీడలు ఉదయం 6:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. మండల స్థాయిలో నిర్వహించు క్రీడలలో ఆసక్తి కలిగిన క్రీడాకారులు పాల్గొని ముఖ్యమంత్రి కప్ 2023 గెలుచుకొనుటకుగాను మండల జిల్లా, రాష్ట్రస్థాయిలో నిర్వహించి ఆటలలో పాల్గొనుటకు 14 వ తేదీన సాయంత్రం 4:00 వరకు పేర్లు నమోదు చేసుకోగలరు. క్రీడాకారులు పేరు నమోదు చేసుకోవడానికి వ్యాయామ ఉపాధ్యాయులు కనకయ్య 96030 85616, స్వామి 9989385997, రవి 77029 69 833. మొబైల్ నెంబర్లకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఎంట్రీ ఫారంల వెంట ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు జత చేయాలన్నారు. సమయం దాటిన తర్వాత ఎలాంటి ఎంట్రీలు స్వీకరించబడవున్నారు.

సీబీఎస్ఈ పది ఫలితాల్లో పాఠశాల టాపర్‌గా రతన్ గౌడ్



నవతెలంగాణ-సిద్దిపేట

సీబీఎస్ఈ పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 96.6 పెర్సెంటేజ్ (483/500) మార్కులు సాధించి ఉమ్మడి మెదక్ జిల్లా వర్గల్‌కు చెందిన జవహర్ నవోదయ విద్యాలయ విద్యార్థి నాచగొని రతన్ గౌడ్ మొదటి స్థానంలో (స్కూల్ టాపర్) గా నిలిచాడు. పట్టణంలోని హరిహర రెసిడెన్సీకి చెందిన నాచగొని రాజ్యలక్ష్మి సత్యం గౌడ్ దంపతుల కుమారుడు రతన్ గౌడ్ టాపర్‌గా నిలవడంతో హరి హర రెసిడెన్సిలో స్వీట్లు పంచుకున్నారు. దీని కోసం కృషి చేసిన ప్రిన్సిపాల్, అధ్యాపకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నవతెలంగాణ



సిద్దిపేట

ఆదివారం 14 మే 2023

ఫైలేరియా కిట్స్ పంపిణీ ఉపయోగం

- బయ్యారం నుంచి ప్రారంభం

నవ తెలంగాణ-గజ్వేల్

ఫైలేరియా వ్యాధిగ్రస్తుల కోసం బయ్యారం గ్రామంలో రూ. 40 లక్షల అంచనాతో కూడిన ఉచిత కిట్స్ పంపిణీ చేశామని సర్పంచ్ మద్దూరు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఫైలేరియాతో బాధ పడుతున్న వారికి మందులు, సబ్బులతో కూడిన ప్రత్యేక కిట్లు తయారీ చేసి పంపిణీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రభుత్వ రికార్డు ప్రకారం 8,121 మంది ఉండగా బయ్యారం గ్రామంలో 12 మంది వ్యాధిగ్రస్తులు ఉన్నారని తెలిపారు. ఈ కిట్లను అందరూ జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు కొలిచేలిమి కుమార్, మండల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పంగ మోహన్ బాబు, ఏఎన్ఎం ఆశ సిబ్బంది, గ్రామస్థులు వెంకటేశం, రాములు, సతీష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



కర్ణాటక తీర్పు బీజేపీకి చెంపపెట్టులాంటిది

- కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంతో కాంగ్రెస్ నాయకుల సంబురాలు



















నవతెలంగాణ-సిద్దిపేట

బీజేపీ దురహంకారానికి కర్ణాటక ప్రజలు ఇచ్చిన తీర్పు చెంపపెట్టు లాంటిదని టీపీసీసీ సభ్యుడు దరిపల్లి చంద్రం, ఎస్సీ సెల్ నాయకులు అధ్యక్షుడు బొమ్మల యాదగిరి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు సూర్య వర్మ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ అన్నారు. కర్ణాటక ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ గెలుపొందడంతో శనివారం స్థానిక పాత బస్టాండ్ వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు డోలు వాయిస్తూ నృత్యాలు చేస్తూ స్వీట్లు పంచుకుంటూ, టపాసులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్ణాటక తీర్పులాగే దేశమంతా వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయనున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర వల్లే కర్ణాటకలో అధికారం చేపడుతున్నట్లు తెలిపారు. తెలంగాణలో కూడా ఇలాంటి సీన్ రిపీట్ ఉండబోతుందన్నారు. అధికారం ఉందనే అహంకారంతో అన్ని వర్గాల ప్రజలను మోదీ ఇబ్బందులకు గురి చేశారన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతోపాటు నిత్యవసర సరుకుల ధరలను కూడా విపరీతంగా పెంచి ప్రజలు అప్పుల పాలయ్యేలా మోదీ వ్యవహరించిన తీరు బాధాకరమన్నారు. దేశ ప్రజలకు మంచి పాలన అందించడంతోపాటు దేశ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందన్నారు. కర్ణాటకలో ఏకపక్షంగా తీర్పునిచ్చిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముద్దం లక్ష్మి, నరసింహారెడ్డి, గయాజుద్దీన్, ఫయాజ్, మజార్ మలిక్, కలిముద్దీన్, షాబుద్దీన్, సీతా బాలు, రాష్ట్ర బిక్షపతి, మధు రఘుపతి, మహరాజ్, మున్నా, స్రవంతి, నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

దేశంలో రాష్ట్రంలో బీజేపీకి పుట్టగతులు ఉండవని కర్ణాటక ఎన్నికల ప్రత్యక్ష సాక్ష్యమని పిసిసి డెలిగేట్ సభ్యులు మాదాటి జస్వంత్ రెడ్డి అన్నారు. శనివారం కర్ణాటకలో కాంగ్రెస్ అనుకూలమైన పవనాలు రావడంతో అధికారం ఖాయమని భావిస్తున్నామన్నారు. బీజేపీ పతనం ఖాయమని వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో ఇదే పరిస్థితి ఉంటుందన్నారు. సీఎం కేసీఆర్‌ను కూడా ప్రజలు ఇంటికి పంపిస్తారన్నారు. ప్రజాక్షేత్రంలో బీజేపీ, బీఆర్ఎస్‌కు చావు దెబ్బ తప్పదన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశంలో కాంగ్రెస్ పవనాలు వీస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని భావించిన కర్ణాటక ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారన్నారు. అంతకుముందు ఇందిరాగాంధీకి, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. స్వీట్లు పంచుకుని, బాణాసంచాలను కాల్చి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి, కొండపాక విజయ్ కుమార్, బురుగుపల్లి కృష్ణారెడ్డి, అజ్జర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో కేసీఆర్‌కు పతనం తప్పదు

కర్ణాటకలో బీజేపీ ప్రభుత్వానికి పట్టిన గతే తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పతనం తప్పదని తెలంగాణ పీసీసీ అధికార ప్రతినిధి నాయిని యాదగిరి అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో ఆ పార్టీ నాయకులు గజ్వేల్‌లో సంబరాలు నిర్వహించుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చే రెండు మూడు నెలల్లో రాబోతున్న ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కేసీఆర్‌కు తగిన బుద్ధి చెప్తారన్నారు. తెలంగాణలో సైతం బీజేపీకి ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలంగాణలో కేసీఆర్ కుటుంబ పాలన చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం అవినీతి అక్రమాలకు పాల్పడుతుందని, ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మమతారెడ్డి, మల్లారెడ్డి, రాజు, నక్క రాములు, నాయిని తిరుపతి, ఆంజనేయులు, శివారెడ్డి, పరుచూరి రాజు, మల్లేశం, వహీద్ ఖాన్, మహేందర్, కృపాకర్, కర్ణాకర్, వెంకట్ గౌడ్, లక్ష్మణ్, నరసింహ గౌడ్, శివులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక

కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అతిపెద్ద పార్టీగా అవతరించిన సందర్భంగా కొండపాక ఎక్స్ రోడ్ వద్ద ఎన్ఎస్‌యుఐ కొండపాక మండల అధ్యక్షులు కుంచెం రవి ఆధ్వర్యంలో బాణ సంచాలు కాలుస్తూ, స్వీట్లు పంచుకుంటూ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో బీజేపీ మత విద్వేషాలను రెచ్చగొడుతూ దేవుని పేరుతో రాజకీయాలు చేస్తూ ఏ విధంగానైనా అధికారంలోకి రావాలని అనేక కుటీల ప్రయత్నాలు చేసిందన్నారు. ఇదేవిధంగా రాబోయే ఎలక్షన్లలో కూడా దేశంలో కానీ, ఈ సంవత్సరంలో జరగబోయే తెలంగాణ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా మెజార్టీ సీట్లు గెలుపొంది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వాసరి లింగారావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మంద కొమురయ్య, కనకయ్య, సిద్దులు, శ్రీనివాస్, పోచయ్య, కనకయ్య, రాములు, మల్లేశం, వినోద్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ గెలుపు పట్ల టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసుకొని ఘనంగా సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో సైతం కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ఇప్పటికైనా మత రాజకీయాలు చేయడం వారి వినాశనానికి నాంది అని, ఈ ఎన్నికలు బిజెపికి గుణపాఠం చెప్పాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శెట్టి సుధాకర్, మండల కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి వేల్పుల వెంకటస్వామి, కిసాన్‌సెల్ అధ్యక్షులు భీంరెడ్డి తిరుపతిరెడ్డి, సీనియర్ నాయకులు బందెల బాలకిషన్, బోయిని జయరాజ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూలం శ్రీనివాస్‌గౌడ్, సోషల్ మీడియా అధ్యక్షులు రఫీ, అంకూస్, ముంజ తిరుపతి, మంద కిష్టయ్య పోలు శ్రీనివాస్, గూడ స్వామి, తూటి రాజిరెడ్డి, గుడిపాటి లింగారెడ్డి, తూటి సంజీవ్‌రెడ్డి, నాగిరెడ్డి తిరుపతిరెడ్డి, ఆవుల సంపత్, సంగెం కిషన్, శనిగరం తిరుపతి, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు రాచురి శ్రీనివాస్, వేముల శ్రీధర్, చిట్యాల రవీందర్, బైరి అయిలయ్య, రాచూరి రంజిత్, నాగు సంజీవ్, చిట్యాల సతీష్, ఓర్సు శ్రీనివాస్, బుర్ర నారాయణ, వేల్పుల లింగయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక రూరల్, మిరుదొడ్డి

కర్ణాటక ప్రజల తీర్పుతో రానున్న2023-2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానుందని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం దుబ్బాక, అక్బురుపేట మండల కేంద్రాల్లోని స్థానిక బస్టాండ్ ఆవరణలో టపాసులు పేల్చి గెలుపు సంబరాలు చేపట్టారు. తదనంతరం మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కర్ణాటక ఎన్నికల్లో 224 స్థానాలకుగాను 136 స్థానాలకు కాంగ్రెస్ కైవసం చేసుకుందన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ పాలనలో పెట్టుబడుదారులను మాత్రమే పెట్టి పోషిస్తుందని ఆరోపించారు. కులాలను విచ్ఛిన్నం చేస్తున్న పాలకులకు ఆఖరి రోజులు దగ్గర్లోనే ఉందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల చీకటి ఒప్పందంలో సాగుతున్న బాగోతాలకు త్వరలోనే ప్రజలు చరణగీతం పాడబోతున్నారన్నారు. ఈ. కార్యక్రమంలో తొగుట ఎంపీపీ నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్, దుబ్బాక మున్సిపల్ అధ్యక్షుడు నర్మెట ఏసు రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల భరత్,దుబ్బాక మండల అధ్యక్షుడు కొంగర రవి,దౌల్తాబాద్ మండల ప్రెసిడెంట్ దశరథ రెడ్డి, పడలా రాములు, లాలూ గణేశ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జయపాల్ రెడ్డి, వెంకటస్వామి గౌడ్, సంపత్, అశోక్, బాలాగౌడ్ తదితరులు ఉన్నారు

నవతెలంగాణ-చేర్యాల

కర్ణాటక రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బీజేపీని ఓడించి కాంగ్రెస్ భారీ అధిక్యంతో విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం మండల కేంద్రంలో టీపీసీసీ మాజీ చీఫ్ పొన్నాల లక్ష్మయ్య వర్గం, టిపిసిసి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి వర్గం కాంగ్రెస్ ఆధ్వర్యంలో వేరువేరుగా బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పొన్నాల లక్ష్మయ్య వర్గం మండల అధ్యక్షుడు ఆది శ్రీనివాస్,మంచాల చిరంజీవులు, ప్రతాప్ రెడ్డి వర్గం నాయకులు కొమ్ము నర్సింగరావు, రాగుల శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దౌల్తాబాద్

కర్ణాటక రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా మండల కేంద్రమైన దౌల్తాబాద్ శివాజీ చౌరస్తాలో మండల పార్టీ అధ్యక్షుడు దశరథ రెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచాలో కాల్చి స్వీట్లను పంచుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ బీజేపీ పతనం కర్ణాటకతో ప్రారంభమైందన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన జూడో పాదయాత్ర మూలంగా ఈ విజయం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్నారు. అదే మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టడం ఖాయమన్నారు. కాంగ్రెస్ ద్వారానే దేశవ్యాప్తంగా బడుగు బలహీన వర్గాల ప్రజలకు సమన్వయం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు భద్రయ్య ఆది వేణుగోపాల్, మాజీ ఎంపీటీసీ స్వామి, సంపత్ రెడ్డి, బండారు లాలయ్య, యాకటి ఆంజనేయులు, దాకుల ఆంజనేయులు, మల్లారెడ్డితో పాటు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేపూర్ మండల కేంద్రంలో గల స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించిందని అన్నారు. బీజేపీ బీఆర్ఎస్ పార్టీలు కలిసి లోపాయకారి ఒప్పందంతో కాంగ్రెస్‌పై దెబ్బ కొట్టాలని చూసిన కర్ణాటక ప్రజలు వారికి ఓట్లతో సమాధానం చెప్పారని గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రమోద్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో కూడా విజయ డంక మోగించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పీఎసిఎస్ మాజీ ఛైర్మన్ నరేందర్ రెడ్డి యూత్ విభాగం మండల అధ్యక్షులు శ్రావణ్ కుమార్, కొండపోచమ్మ ఆలయ మాజీ ఛైర్మన్ మల్లేశం, గొల్లపల్లి ఎంపిటిసి మహేందర్ గౌడ్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, అజీజ్, హరికిషన్, సుధాకర్, వెంకటరెడ్డి, నర్సింహారెడ్డి, చిరంజీవి, భిక్షపతి, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

కర్ణాటక రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయపరంపర సాగించిన సందర్భంగా మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం చౌరస్తా వద్ద కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జీ కవ్వంపల్లి సత్యనారాయణ అద్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు టపాసులు కాల్చి,స్వీట్స్ పంపిణీ చేసి విజయోత్సవ సంబురాలు చేసుకున్నారు. దక్షిణ భారత దేశంలో బీజేపీ పార్టీ కుట్రపూరిత, మోసపూరిత విధానాలకు కన్నడ ప్రజలు తమ ఓటు హక్కుతో సరైన గుణపాఠం చెప్పి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అత్యధిక మెజారిటీతో పట్టం కట్టి సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సుగమమం చేశారని. రాబోయే తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో కన్నడ నాట వెలువడిన ఫలితాలే పునరావృతమవుతాయని కవ్వంపల్లి ఆశాభావం వ్యక్తం చేశారు.మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి, నాయకులు ఒగ్గు దామోదర్, పులి కృష్ణ, డీవీ రావు,మంకాల ప్రవీణ్, గూడెల్లి శ్రీకాంత్, రొడ్డ మల్లేశం, లింగాల లక్ష్మన్, చిలివేరు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి మాది..ఆడంబరాలు మీవా..?

- ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి చొరవతోనే అభివృద్ధి పనులు



నవతెలంగాణ-తొగుట

మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు జరుగుతుంటే... కొబ్బరి కాయలు కొడుతూ బీజేపీ నాయకులు ప్రజలను మభ్యపెడుతున్నారని మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సిరినేని గోవర్ధన్ రెడ్డి మండిపడ్డారు. ఎల్లారెడ్డిపేట గ్రామంలో పీఆర్ నిధులతో బిటి రోడ్ నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గంలో బీటీ రోడ్ల రెన్యూవల్ కోసం గత సంవత్సరం జూన్‌లో సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ రావుల సహకారంతో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి రూ.40 కోట్లు నిధులు మంజూరు చేశారని తెలిపారు. వర్షాకాలం కావడంతో పనులు చేపట్టలేకపోయామని, నేడు తొగుట మండలం మొత్తం రోడ్లు ప్రభుత్వం రెన్యూవల్ చేస్తుందన్నారు. తమ గ్రామంలో నీకేం సంబంధమని, నువ్వు ఒక సర్పంచ్‌వు మాత్రమేనని తమను అవమానపరడం సరి కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ప్రోద్బలంతోనే బీజేపీ నాయకులు సర్పంచ్, ఎంపీటీసీలను అవమాన పరుస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో ఎంపీ నిధులు మంజూరు చేయిస్తే ఎమ్మెల్యే చేయించారని చెప్పుకుంటూ కొబ్బరి కాయలు కొడుతున్న బీజేపీ నాయకులు ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యే ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. తమ గ్రామాల్లో తమకు తెలియ కుండా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడానికి ప్రయత్నిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

ఓటమి భయంతోనే బీజేపీ నాయకుల దుష్ప్రచారం.

దుబ్బాక నియోజకవర్గంలో ఉప ఎన్నికల్లో ఎం కోల్పోయామో ప్రజలు గ్రహించారని, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి సాధ్యమని ప్రజలు విశ్వసిస్తున్నారని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో ఎమ్మెల్యే పైసా అభివృద్ధి చేయలేదని, చేస్తే ప్రొసీడింగ్ తీసుకురావాలన్నారు. ఎంపీ కృషితో పనులు మంజూరు అవుతుంటే ఎమ్మెల్యే మంజూరు చేశాడని చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. ఎమ్మెల్యే ఎక్కడికి వెళ్లినా మీ ఇంటి ముందు సీసీ రోడ్డు, బాత్రూమ్, స్తంభానికి వేసిన లైట్లు, ధాన్యం కల్లాలు, గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌లు ప్రధాని మోదీ ద్వారా వొస్తున్నాయని చెపుతున్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరి రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో దుబ్బాక నియోజకవర్గంలో పనులు జరుగుతుంటే సీఎం కేసీఆర్ ద్వారా మంజూరు చేసిన నిధులు కావా..ఈ విషయం మీకు తెలియదా అని ప్రశ్నించారు. బీజేపీ ఎమ్మెల్యే ఎంపీలు రాష్ట్రానికి కేంద్రం నుంచి నిధులు తేవడంలో ఘోరంగా విఫలమయ్యారని ఆరోపించారు. తెలంగాణకు బీజేపీ ప్రభుత్వం డోకా చేసిందని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఇప్పటికే కర్ణాటక రాష్ట్రంలో బీజేపీకి ప్రజలు తగిన శాస్తి చేశారన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కంది రాంరెడ్డి, ఎంపీటీసీ వేల్పుల స్వామి, కో అప్షన్ సభ్యులు ఎండీ కలీమోద్దీన్, నాయకులు చిలువేరి రాంరెడ్డి, కుంభం రఘోత్తమ్ రెడ్డి, మెట్టు స్వామి, మంగ నర్సింలు, కిరణ్ కుమార్ రెడ్డి, బుర్ర నర్సింలు గౌడ్, నరేందర్ గౌడ్, కుర్మ పోచయ్య వెంకట్ గౌడ్, బోయిని శ్రీనివాస్, జిగిరి బాల రాజు, అంబిగళ్ల స్వామి, పోచయ్య, భాస్కర్, శెట్టి రమేశ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా మారిన ఐకేపీ వీవోఏల బతుకులు

- కనీస వేతనం రూ.26 వేలు అందించాలి



నవతెలంగాణ-మిరుదొడ్డి

గత 20 సంవత్సరాల నుంచి మహిళా సంఘాల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తున్న గ్రామీణ స్థాయి వివోఏను ప్రభుత్వం గుర్తించడంలో విఫలమవుతుందని వివోఎల జిల్లా నాయకులు యమున, మహేష్ అన్నారు. శనివారం మిరుదొడ్డి మండల కేంద్రంలో బిక్షాటన చేస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో పనిచేస్తున్న వివోఏలకు ప్రభుత్వం రూ.26 వేలను అందించాలన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ.10 లక్షల ప్రమాద బీమాను అందించాలని డిమాండ్ చేశారు. వారికి ఐడి కార్డులు అందించి అర్హులైన వివోఏలను సిసిలుగా ప్రమోషన్ ఇవ్వాలన్నారు. గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా వారికి ప్రతి నెల వేతనాన్ని నేరుగా వ్యక్తిగత ఖాతాలోనే జమ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివోఏలు స్వప్న మంగమ్మ, ప్రియాంక, మానస, లావణ్య, రాణి సిద్ధిరాములు, కనకయ్య, వెంకటలక్ష్మి, సుమలత భూపాల్, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

10 జీపీఏ సాధించిన విద్యార్థులకు సన్మానం



నవతెలంగాణ-నంగునూరు: నంగునూరు మండలంలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులను, విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను శనివారం బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో జెడ్పీహెచ్ఎస్‌లో సన్మానం చేశారు. టపాకాయలు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ సిద్దిపేట నియోజకవర్గ సమన్వయ కర్త నార్లపురం రాంమోహన్, మండల అధ్యక్షులు గోవిందారం రవితో కలిసి మాట్లాడుతూ మంత్రి హరీశ్‌రావు పది ఫలితాలపై ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించారన్నారు. విద్యార్థుల స్థితి గతులను తెలుసుకొని వారి కష్టాలు వస్తే భరోసా కల్పించారన్నారు. మండలంలో 18మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లాలో అత్యధిక 10 జీపీఏ సాధించిన నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అక్కెనపల్లి మోడల్ స్కూల్ నిలిచాయన్నారు. నంగునూరు మండల నాయకులకు, ఉపాధ్యాయుల కు, విద్యార్థుల తల్లి దండ్రులకు బీఆర్ఎస్వీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ చౌడుచెర్ల మమతా-జయపాల్ రెడ్డి, ఎంపీటీసీ కోల సునీత-మహేందర్ గౌడ్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, మండల ప్రధాన కార్యదర్శి కాశబోయిన సంపత్, యువజన నాయకులు వెంకట్ రెడ్డి, రచ్చ సిద్దు, నియోజకవర్గ ప్రచార కార్యదర్శులు పెంబర్తి అనిల్ యాదవ్, దేవులపల్లి కృష్ణ, నంగునూరు అధ్యక్షులు నర్సింలు, మండల ఉపాధ్యక్షులు అప్పాల శేఖర్, మన్నే బాబు, పెంబర్ల రమేష్, సోషల్ మీడియా కన్వీనర్ ఆకారం రాజేందర్, అనిల్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థి యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాలు అమలు చేయాలి

- అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం
- ఆరవ రోజు సమ్మె



నవతెలంగాణ-గజ్వేల్

ఐకేపీ వివోఏలకు కనీస వేతనాలు అమలు చేయాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు సంధిటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఐకెపి వివోఎల సమ్మె ఆరో రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. లోన్లు ఇప్పించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు జరపడం వింటి బాధ్యతలను ఐకేపీ వివోలు చేపడుతున్నారన్నారు.ప్రభుత్వం వేతనాలు పెంచుతామని అనేక దఫాలుగా ప్రకటించినా ఆచరణలో మాత్రం జీవో విడుదల చేయలేదన్నారు. ప్రభుత్వ మీటింగ్‌లకు ఎన్నికలకు డ్వాక్రా మహిళలకు సమీకరణకు వాడుకుంటున్న ప్రభుత్వం కనీస వేతనాలు ఎందుకు అమలు చేయాలని ప్రశ్నించారు. వివోఎలు పనిచేస్తున్న వారు ఎక్కువమంది ఆర్థికంగా వెనుకబడిన వారే ఉన్నారన్నారు. వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామంలో మహిళలందరికి రుణాలు అందజేస్తున్నా, పెరుగుతున్న గృహ అవసరాలతో వివోఎల కుటుంబాలు అప్పుల పాలవుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి యూనియన్ నాయకత్వంతో చర్చించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నికిత, ఎల్ల స్వామి, కనుకయ్య రాజు, యాదగిరి, నరసింహులు, బిక్షపతి, మౌనిక, లత, రేణుక, మహేశ్వరి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-మద్దూరు

గ్రామాల్లోని ప్రజలు దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలని చేర్యాల సిఐ సత్యనారాయణ రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎండాకాలం సందర్భంగా గ్రామీణ ప్రాంత ప్రజలు ఎక్కువ మంది ఆరుబయటే నిద్రపోతారు కాబట్టి ఇండ్లకు తాళాలు వేసుకొని ఆరుబయట నిద్రించాలని కోరారు. గ్రామాల్లో ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఎండాకాలం సందర్భంగా విద్యార్థులకు స్కూళు లేకపోవడంతో వారు చెరువల వద్దకు వెళ్తారన్నారు. కాబట్టి పిల్లలు ఎవరు చెరువులు, బావుల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని ఆయన కోరారు. మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు తమ తమ గ్రామాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అలాగే రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణదారులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎస్సై నారాయణ గౌడ్ ఉన్నారు

ఓపెన్ జిమ్ కోసం నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్సీ



నవతెలంగాణ-కొండపాక

ఓపెన్ జిమ్ కోసం రూ.7,20,000ల నిధులను మెదక్ శాసనమండలి సభ్యులు వంటేరు యాదవ రెడ్డి తన నిధుల నుంచి మంజూరు చేస్తూ శనివారం రోజున ప్రొసీడింగ్ అందజేశారు. కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో యువకులకు వ్యాయామం చేసుకునేందుకు అందుబాటులో ఉండే విధంగా దుద్దెడ గ్రామానికి గ్రామ సర్పంచ్ ఆరెపల్లి మహదేవ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్‌ల విజ్ఞప్తి మేరకు నిధులను మంజూరు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావుల ఆశీర్వాదంతో ఉమ్మడి మెదక్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత డాక్టర్ యాదవ రెడ్డి తమ గ్రామానికి చాలాసార్లు వచ్చారన్నారు. గ్రామ యువకుల కోరిక మేరకు తాము అడగ్గానే ఎమ్మెల్సీ ప్రొసీడింగ్ అందజేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. దుద్దెడ గ్రామ ప్రజలు, యువకుల పక్షాన ఎమ్మెల్సీ యాదవ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది



నవతెలంగాణ-మిరుదొడ్డి

రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు అన్నారు. శనివారం మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామంలోని ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎలాంటి సమస్య ఉన్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. రైతులు ఐకెపి కొనుగోలు కేంద్రం వద్ద విద్యుత్ స్తంభాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పడంతో వెంటనే సంబంధిత విద్యుత్ అధికారులతో మాట్లాడి రెండు మూడు రోజుల్లో విద్యుత్ సమస్య పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కిష్టయ్య, వార్డు సభ్యులు శ్రీనివాస్ ,బొమ్మ రాములు, ఏపిఎం కృష్ణారెడ్డి, సీసీ బాలరాజు, సిబ్బంది యమున తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ విజయం పట్ల సంబురాలు



నవతెలంగాణ-తొగుట

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి కర్ణాటక తీర్పు చెంప పెట్టులాంటిదని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొంగరి నర్సింలు అన్నారు. శుక్రవారం కర్ణాటక రాష్ట్రములో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్న సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు టపాసులు పేల్చి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో సంబరాలు చేసుకున్నామన్నారు. బీజేపీ నేతలకు అధికార పార్టీ నాయకులకు ఈ ఫలితం చెంప పెట్టు లాంటిదన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో ఇలాంటి ఫలితాలే పునరావృతం అవుతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఏ సీఎస్ డైరెక్టర్ మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్కం స్వామి, జిల్లా నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి, టిపిసిసి ఫిషర్ మెన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాక తిరుపతి ముదిరాజ్, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు కాసర్ల నర్సింలు, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు శ్రీనకర్ రెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ అఖిల్ గౌడ్, యాదగిరి, కనకయ్య, విష్ణు, నరేష్, గణేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాభివృద్ధికి సహకారం అభినందనీయం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయానికి కీర్తిశేషులు తోట వీరయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు తోట నరసింహులు లక్ష రూపాయల విలువ గల రేకులు, డ్రిల్స్, అందించారు. హనుమాన్ దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తున్న తోట నరసింహులుకి గ్రామస్తులు, హనుమాన్ సేవ భక్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ సేవ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ మాలాధారణ స్వాములకు అన్నదానం



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని మర్మముల గ్రామంలో హనుమాన్ మాలధారణ స్వాములకు శ్రీ బాలాజీ రియల్ ఎస్టేట్ సంస్థ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ బాలాజీ రియల్ ఎస్టేట్ సంస్థ యజమానులు మంద సుమన్, దాకూరి తిరుపతిరెడ్డి, హనుమాన్ మాల ధరించిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో బైరి సోని మృతికి కొవ్వొత్తుల నివాళి



నవతెలంగాణ-బెజ్జంకి : తెలంగాణ ప్రభుత్వం వ్యవహరించిన తీరువల్ల మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడి మృతిచెందిన జేపీఎస్ బైరి సోని కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి లింగాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక అంబేడ్కర్ విగ్రహం చౌరస్తా వద్ద జేపీఎస్ బైరి సోని మృతికి బీఎస్పీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన బైరి సోని కుటుంబానికి ప్రభుత్వం రూ.కోటీ ఎక్స్‌గ్రేసియా చెల్లించి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని బీఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. బీఎస్పీ, స్వేరోస్ నాయకులు పాల్గొన్నారు.

గంగమ్మ తల్లి గౌరవెల్లిని తాకింది



నవతెలంగాణ-అక్కన్నపేట

మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే సతీష్ కుమార్ ప్రతిష్టాత్మకంగా పూర్తి చేసిన ప్రాజెక్టు గౌరవెల్లి ప్రాజెక్ట్. ఇప్పటికే ప్రాజెక్టు నిర్మాణ పనులన్నీ పూర్తయ్యాయి. మోటార్ల పరిశీలనలో భాగంగా శనివారం ప్రాజెక్ట్ అధికారులు, బీఆర్ఎస్ అక్కన్నపేట మండల నాయకులు మోటార్ ఆన్ చేసి ప్రాజెక్టులోకి కొంతమేర నీళ్లు విడిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్షల ఎకరాలకు నీరందించాలనే లక్ష్యంతో 8 టీఎంసీల ఈ ప్రాజెక్టుకు సహకరించిన నిర్వాసితులకు కృతజ్ఞతలు తెలియజేశారు. జూన్‌లో సీఎం కేసీఆర్‌తో ప్రాజెక్ట్ అట్టహాసంగా ప్రారంభమవుతుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.


ఆస్పత్రిలో చలివేంద్రం ప్రారంభం



నవ తెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ గవర్నమెంట్ హాస్పిటల్ పక్కన అదితి హాస్పిటల్ వారు ఏర్పాటు చేసిన చలివేంద్ర కార్యక్రమంలో పాల్గొని చలివేంద్రం కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎంసీ రాజమౌళి, ఆత్మ కమిటీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, సిఐ వీరప్రసాద్ , నాయకులు రఘుపతి రెడ్డి ఇక్బాల్, హనుమంత్ రెడ్డి ఉమర్ ,అహ్మద్, అదితి హాస్పిటల్ ఎండి నగేష్ గౌడ్, నాగరాజు తదితరులు ఉన్నారు.

బీజేపీని ప్రజలు తరిమి కొడతారు



నవతెలంగాణ-మద్దూరు

బీజేపీని కర్ణాటక ప్రజలు రాష్ట్ర ఎన్నికల్లో ఓడించిన మాదిరిగానే భారతదేశ వ్యాప్తంగా ప్రజలు బిజెపి పార్టీని తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు చేట్కూరి కమలాకర్ యాదవ్ అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపులో భాగస్వాములైన ఓటర్లకు కార్యకర్తలకు నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరుస్తుందని మనస్ఫూర్తిగా విశ్వసిస్తున్నారని ఆయన తెలిపారు, తెలంగాణ రాష్ట్రంలో ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయని ఆయన తెలిపారు, రాష్ట్రంలోని ప్రజలు, యువకులు, విద్యార్థులు, మేధావులు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉండాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన కేసీఆర్ రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఓటుతో బుద్ధి చెబుతారని ఆయన అన్నారు.

మంచినీటి సమస్య లేకుండా చేయటమే మంత్రి లక్ష్యం

మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సులి



నవ తెలంగాణ-సిద్ధిపేట

మంత్రి హరీశ్ రావు ప్రత్యేక చొరవతో మల్లన్న సాగర్ ప్రాజెక్ట్ ద్వారా సిద్ధిపేట పట్టణ ప్రజలకు తాగునీరు అందించబోతున్నట్లు మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు అన్నారు. ఇటీవలి కాలంలో మల్లన్న సాగర్ ప్రాజెక్ట్ ద్వారా పట్టణానికి నీరు అందించే కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి హరీశ్ రావు శ్రీకారం చుట్టగా, పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీ, టీచర్స్ కాలనీ, కళ్ళకుంట కాలనీలలో మల్లన్న సాగర్ ద్వారా అందించే మంచినీటి సరఫరా ట్రాయల్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, ఆయా వార్డు కౌన్సిలర్లు, అధికారులు కలిసి వార్డులలో ప్రజల ఇంటి వద్దకు వెళ్లి మంచినీటి సరఫరాను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, కౌన్సిలర్లు ఎడ్ల అరవింద్ రెడ్డి, ధర్మవరం బ్రహ్మం, పట్టణ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డి , శ్రీనివాస్ యాదవ్, ఏ.ఈ.అన్వేష్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ సతీష్ , ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ



నవ తెలంగాణ-రాయపోల్

రాయపోల్ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు తుడుం ప్రశాంత్ జోవిదా వివాహానికి ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్, హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. సీనియర్ నాయకులు మామిడి మోహన్ రెడ్డి, జెడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, దౌల్తాబాద్ మండల యూత్ అధ్యక్షులు నర్రా రాజేందర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ మురళి, సుదర్శన్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ చింటూ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాసం నరసింహారెడ్డి, జనార్ధన్ రెడ్డి, చింతకింది మంజూరు, తుప్పతి ప్రవీణ్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

సంధ్యారాణిని కోల్పోవడం సంస్థకు తీరని లోటు



నవ తెలంగాణ -గజ్వేల్

గత 20సంవత్సరాల నుంచి రామ నామమే శాశ్వతమని కోటి రామ నామాలు లిఖించి గజ్వేల్‌లోని శ్రీరామకోటి భక్త సమాజం ద్వారా రామకోటి ఉగాది పురస్కారం ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి, చైర్మన్ రాజమౌళి చేతుల మీదుగా ఉందుకున్న బింగి సంధ్యారాణి భక్తురాలు శనివారం హైదరాబాద్‌లో తుది శ్వాస విడిచారు. ఇలాంటి భక్తురాలిని కోల్పోవడం రామకోటి భక్త సమాజానికి తీరని లోటు అని సంస్థ అధ్యక్షుడు రామకోటి రామరాజు తెలిపారు.

నిరుపేద మహిళలకు చీరల పంపిణీ



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

పొట్లపల్లి గ్రామంలో గంగిశెట్టి మధురమ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వందమంది నిరుపేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు నిర్వాహకులు జగదీశ్వర్ మాతృ మూర్తి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం పొట్లపల్లి గ్రామంలో విద్యార్థులకు బుక్స్, పెన్నులు, ప్లేట్స్, బ్యాగులు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుశీల హుస్నాబాద్ మండల వైస్ ఎంపీపీ నిర్మల నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ హుస్నాబాద్ మండలం బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ గౌడ్, గ్రామ పాలకవర్గ సభ్యురాలు సిహెచ్ కవిత, సామాజిక సేవకుడు కె రాజు పాల్గొన్నారు .

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి

నవతెలంగాణ-మర్కుక్

గ్రామీణ ప్రాంత రైతుల శ్రేయస్సు కోసం గ్రామాల్లో చేపడుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ధాన్యాన్ని విక్రయించుకోవాలని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. శనివారం జగదేవపూర్ సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని చేబర్తి, వరదరాజపూర్ గ్రామాలలో మర్కుక్ ప్రజాప్రతినిధులు ఎంపీపీ పాండు గౌడ్, జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, జగదేవపూర్ సహకార సంఘం చైర్మన్ ఇంద్రసేనారెడ్డి సర్పంచులు అశోక్ ప్రవీణ్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బబ్బురి రాందాసుగౌడు, సర్పంచి మాధవి రాజిరెడ్డి, ఉప సర్పంచులు స్వామి, మహేష్, మల్లేశం, బాల్ నర్సయ్య కృష్ణ, వ్యవసాయ అధికారి టి నాగేందర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి విష్ణు, ఆయా గ్రామాల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు హమాలీ కార్మికులు తదితరులున్నారు.


స్పోర్ట్స్ విలేజ్ ఏర్పాటేదీ?

ఏడాది దాటిన స్థలం కేటాయింపు
ఏడాదైనా కదలనీ ఫైల్

నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో క్రీడా గ్రామం (స్పోర్ట్స్ విలేజ్) ఏర్పాటుకు స్థలం కేటాయించి ఏడాది దాటిపోతున్నా ఇంకా అడుగుపడ లేదు. నిర్మాణం పనులకు ఎప్పుడు శ్రీకారం చుడుతారోనని క్రీడాకారులు ఆశగా ఎదురు చూస్తున్నారు. గజ్వేల్లో క్రికెట్ మైదానం ఏర్పాటు చేస్తామని ఇటీవల గజ్వేల్ బి ఆర్ ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి హరీశ్రావు ప్రకటించిన నేపథ్యంలో క్రీడా గ్రామంపై చర్చ క్రీడాకారుల మొదలైంది. గ్రామీణ ప్రాంతాల్లోని నైపుణ్యాన్ని వెలికి తీసి క్రీడలకు పెద్దపీట వేయాలని నిర్ణయించిన తెలంగాణ సర్కారు గజ్వేల్లో క్రీడా గ్రామం ఏర్పాటుకు నిర్ణయించింది. ఇందుకు సంబంధించి పట్టణ శివారులో 20 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, ఫుట్ బాల్, బ్యాట్మెంటన్, రన్నింగ్ ట్రాక్, బాక్సింగ్ వేది కలు నిర్మించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో గజ్వేల్ జాతీయ, రాష్ట్రస్థాయి క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేలా సౌకర్యాలు రానున్నాయని క్రీడాకారులు సంతోషించారు. కానీ పనులు ప్రారంభం కాకపోవటంతో నిరాశ చెందుతున్నారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 5 వేలకుపైగా క్రీడాకా రులున్నారు. కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, ఫుట్బాట్తో పాటు ఇతర ఆటల్లో రాణిస్తూ జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుతున్నారు. మిగతా ఔత్సాహిక క్రీడాకా రులు సాధన చేసేందుకు జిల్లా కేంద్రంలో తప్పితే ఇతర ప్రాంతాల్లో ప్రభుత్వం తరఫున ఎలాంటి సదుపాయాలు లేవు. దీంతో చాలా మంది క్రీడాకారులు హైదరాబాద్, సిద్ధిపేటల్లోని మైదానాల్లోకి వెళ్ళి సాదన చేసుకుంటున్నారు.. ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే క్రీడ ప్రైవేటు పాఠశాలలు, దేవాలయాలకు చెందిన ఖాళీ స్థలాల్లో నిర్వహిస్తున్నారు. రెండేళ్ల కిందట గజ్వేల్లోని మినీ స్టేడి యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల ప్రారంభానికి వచ్చిన మంత్రి హరీష్ రావు గజ్వేల్లో క్రీడా గ్రామం నిర్మాణానికి హామీ ఇచ్చారు. ఇప్పుడు క్రికెట్ మైదానాన్ని అందు బాటులోకి తీసుకొస్తామని హామీ ఇవ్వటంతో క్రీడా - కారులు సంతోషంలో మునిగిపోయారు. గజ్వేల్లో ప్రస్తుతానికి మినీ స్టేడియం ఉన్నా పూర్తిస్థాయిలో క్రీడాకారులకు ఉపయోగపడటం లేదు. దానిని తాత్కాలికంగా ఆర్టీఏ కార్యాలయానికి కేటాయించారు. ఆవరణలో ప్రస్తుతం విద్యార్థులకు వేసవి క్రీడా శిబిరాలు నిర్వహిస్తున్నారు. పూర్తి సౌకర్యాలతో క్రీడా గ్రామం అందుబాటు లోకి వస్తే క్రీడల నిర్వహణలో గజ్వేల్ స్థాయి మరింత పెరగనుంది.

గజ్వేల్లో క్రీడా గ్రామం



గజ్వేల్లో క్రీడా గ్రామం ఏర్పాటుకు సంబంధించి ఇప్పటికే ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాం. ఇందుకోసం శాఖలవ రంగా కృషి జరుగుతోంది. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు ప్రత్యేక దృష్టితో గజ్వేల్ లో క్రీడా గ్రామం ఏర్పాటుకు కృషి జరుగుతుందన్నారు. క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తాం. తెలంగాణలోని ఎక్కడ దేని విధంగా ఇక్కడ క్రీడా గ్రామం ఏర్పాటు చేస్తారు.

వంటేరు ప్రతాప్‌రెడ్డి


ఎంపీ ఆశీస్సులు తీసుకున్న కర్ణాకర్ రెడ్డి



నవతెలంగాణ-మర్కుక్

బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండలాద్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి జన్మదినం సందర్భంగా మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఆరోగ్యశాఖ మౌలిక సదుపాయాల కార్పోరేషన్ చైర్మన్ ఎర్రోల్ల శ్రీనివాస్‌ను వేరు వేరుగా కలసి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం కర్ణాకర్ రెడ్డికి శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, గజ్వేల్ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెండే మధు, బీఆర్ఎస్ మర్కుక్ మండల బీసీ సెల్ అధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్, మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ ,మర్కుక్ పాతూర్ పాములపర్తి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అజయ్ రెడ్డి, మల్లేశ్ ముదిరాజ్, పిట్ట మహేష్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి పాపోల్ల రాజు, మల్లేష్ యాదవ్, నవీన్, పుట్ట రవి, యశ్వంత్ రెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, తదితరులున్నారు.

కర్ణాటక రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలనకు చరమగీతం



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

కర్ణాటక రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలనకు చరమగీతం పాడుతూ బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించి తగిన గుణపాఠం చెప్పారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మార్క అనిల్ గౌడ్ శనివారం విమర్శించారు. దేశవ్యాప్తంగా సబండ వర్గాల ప్రజలను నిలువు దోపిడీ చేస్తూ బీజేపీకి అనుకూలంగా ఉన్న కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు దోచి పెడుతున్నరని అన్నారు. ఆనాడు బానిసత్వంలో బ్రిటిష్ పరిపాలన ఎలా సాగిందో నేటి బిజెపి పాలన ప్రజలను బానిసత్వంలోకి మళ్లీ నెట్టేలా కొనసాగుతుందని అన్నారు. కర్ణాటకలో దోపిడీ చేసిన ప్రజాధనంతో ప్రభుత్వాన్ని కులగొట్టి గద్దెనెక్కిన బిజెపి అరాచకాలకు అవినీతి పాలనకు విసికి పోయిన కర్ణాటక ప్రజలు ఎన్నికల సమయం ఎప్పుడు వస్తుందని ఎదురు చూశారన్నారు. కన్నడ ఎన్నికల్లో బిజెపి అవినీతి పాలన అంతమవడంతో కర్ణాటకలో ప్రజలు సంబరాలు జరుపుకుంటున్నారన్నారు. బీసీల హక్కులను కాలరాస్తూ అన్ని రంగాలలో విభజించి పాలిస్తు వివక్షతో వ్యవహరిస్తున్న బిజెపిని బీసీలంతా ఒకటై కర్ణాటకలో ఓడిచ్చినట్టుగానే దేశంలో కూడా ఓడించాలని కోరారు.